

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

అనంతపురం
శ్రీ సత్యసాయి

సోమవారం, 01 సెప్టెంబరు 2025

పేజీలు 11


స్వామివారికి భూదానాలు.. వారికి ఫలహారాలా?

కంచికి చేరిన హుండీ గల్లంతు

# గూగూడులో 'భో'మాయ'!

- భక్తాదులకు చిరాకు పుట్టిస్తున్న ఆలయ ఈవో తెగింపు నిర్లక్ష్యం
- స్వామి పుణ్యమా అని అమాంతం పెరుగుతున్న ఆ అన్నదమ్ముల ఆస్తులు!
- అన్నీ తెలిసిన మౌనముద్రలో జిల్లా దేవాదాయ శాఖ అధికారులు
- జిల్లా కలెక్టర్ చొరవ చూపాలంటున్న స్థానికులు, భక్తాదులు






"శింగనమల నియోజకవర్గం నార్పల మండల కేంద్రంలోని సుప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన గూగూడు స్వామి సన్నిధిలో జరుగుతున్న అవినీతి అక్రమాలను ఇదివరకే "మేజర్ న్యూస్" ఓ రెండు కథనాలతో సంబంధిత దేవాదాయ శాఖ ఉన్నతాధికారులను, స్థానిక భక్తాదులను జాగృతం చేసింది. స్వామి వారి హుండీ మాయమైన విషయం ఇంకా కొలిక్కి రాకనే స్వామివారికి భూదానాలు వారికి ఫలహారాలు అన్నట్లుగా గూగుడులో స్వామి సన్నిధిలో భో మాయలు జరుగుతున్నాయని అత్యంత విశ్వసనీయ వర్గాల సమాచారం."

శింగనమల ప్రీసీ ఇంచార్జ్, మేజర్ న్యూస్

02

## భూదానాలు ఎవరికి ఫలహారాలు?

స్వామివారికి పలువురు భక్తులు ఎంతో భక్తిశ్రద్ధలతో విలువైన భూములు, ఆస్తులను సమర్పించారు. ఉదాహరణకు ( కీర్తిశేషులు కొత్త కాపు రామిరెడ్డి భార్య రామక్క సర్వేనెంబర్ 413-2లో ఒక ఎకరం, 2, ఇటికెల వీరభద్రయ్య కుమారుడు... మరి ఆ భూములు స్వామి వారి పేరు మీదే ఉన్నాయా? లేక ఆ అన్నదమ్ముల పేరు మీద ఉన్నాయా? అని ఆరా తీయగా ఎన్నో దశాబ్దాల క్రితం స్వామివారికి నైవేద్యంగా ఇచ్చిన భూదానాలు పక్కదారి పట్టాయన్న అనుమానం ఎవరికైనా కలగక మానదు. ఎందుకంటే స్వామివారి ఉత్సవ సమయంలో పక్కదారి పట్టిన హుండీని ఇంతవరకు భక్తాదులకు చూపలేదు, ఆ సందేహాలను సంపుష్టిగా నివృత్తి చేయలేదు.



మహిళల అభ్యున్నతిలో అద్భుత ఫలితాలిస్తున్న

## సూపర్‌సిక్స్ పథకాలు

రాష్ట్రంలో ఎక్కడ చూసినా కూటమి ప్రభుత్వంపై మహిళల ప్రశంసలు

**స్త్రీశక్తి పథకం విజయోత్సవ సభలో రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత**

**అనంతపురం రూరల్ మండలంలో మహిళలతో భారీ ర్యాలీ**

**డ్వాక్రా మహిళలకు రూ.23కోట్ల రుణాల పంపిణీ**

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సూపర్ సిక్స్ హామీలతో మహిళల అభ్యున్నతిలో అద్భుత ఫలితాలు ఇస్తున్నాయని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత పేర్కొన్నారు. సూపర్ సిక్స్ - సూపర్ హిట్ పేరుతో అనంతపురం రూరల్ మండలం పాపంపేటలో స్త్రీశక్తి పథకం విజయోత్సవ ర్యాలీ అనంతరం సభ కార్యక్రమాన్ని నిర్వహించారు. మహిళలతో కలిసి పాపంపేట జియో ఆఫీస్ నుండి జొన్న ఐరన్ మార్ట్ వరకు ర్యాలీ నిర్వహించారు. మహిళలంతా సూపర్ సిక్స్-సూపర్ హిట్ అంటూ నినాదాలు చేస్తూ ముందుకు సాగారు. అనంతపురం రూరల్ మండలంలోని డ్వాక్రా మహిళలకు రూ. 23 కోట్లు రుణాలకు సంబంధించిన

మిగతా 2లో




ఉరవకొండ ప్రోహిబిషన్ ఎక్సైజ్ స్టేషన్

పట్టించుకోని ఎక్సైజ్ అధికారులు..

# ఊరు వాడ గొలుసు దుకాణాలు..

పట్టణంలో ఉదయాన్నే తెరుచుకున్న రేణుక వైన్స్

ఉరవకొండ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో మద్యం అమ్మకాలు దొడ్డిదారున నడుస్తున్నాయి . లైసెన్స్ దుకాణదారులు ప్రభుత్వ నిబంధనలు గాలికి వదిలేసి ఇష్టారాజ్యంగా విక్రయాలు జరుగుతున్నా ఎక్సైజ్ అధికారులు పట్టించుకోవడం లేదు . రాష్ట్రంలో ఎక్కడ బెల్టు షాపులు ఉండకూడదన్న కూటమి ప్రభుత్వ అధినేత ఆదేశాలను ఎక్సైజ్ అధికారులు బేఖాతరు చేస్తున్నారు.

03

- ప్రభుత్వ నిబంధనలు గాలికి వదిలేశారు.
- ఉదయం 8 గంటలకే తెరుచుకుంటున్న లైసెన్సు దుకాణాలు.
- బాటిల్ పై రూ 10 నుంచి 20 లో వసూలు చేస్తున్న బెల్టు నిర్వాహకులు.




విద్యుత్ శాఖలో అక్రమ వ్యవహారంలో ఆరితేరాడు

# సంపద సృష్టిస్తాడు

విద్యుత్ శాఖలో అవినీతి తిమింగలం

అక్రమ బిల్లులు చేయడం
ఇష్టానుసారమైన వ్యవహారం
ఆయనకు వెన్నతో పెట్టిన విద్య

విద్యుత్ శాఖలో అవినీతి తిమింగలాలకు ఏమాత్రం తీసుకొని విధంగా సంపద సృష్టించడంలో తనకంటూ వేరే వారు లేరని తేక గుర్తింపును సాధించుకున్న ఈ ఉద్యోగి నిత్యం వార్తలలో నిలుస్తుంటాడు. అక్రమ దందాలకు పెట్టింది పేరుగా మారిపోయాడు.

అనంతపురం టౌన్ మేజర్ న్యూస్

02

## వినాయక నిమజ్జన వేడుకల్లో పాల్గొన్న ధర్మతేజ



కళ్యాణదుర్గం టౌన్, మేజర్ న్యూస్ : పట్టణంలో ఐదు రోజులుగా జరుగుతున్న గణేష్ చతుర్థి ఉత్సవాల్లో ఆదివారం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు ఆదేశాలతో యువ నాయకుడు దేవినేని ధర్మతేజ నిమజ్జన వేడుకల్లో యువకులతో కలసి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భారీ సంఖ్యలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, పాల్గొన్నారు.

## వేలం పాటలో రూ.1.20 లక్షలతో దక్కించుకున్న వినాయకుని లడ్డు



యాడికి, మేజర్ న్యూస్ : మండల పరిధి రాయలచెరువు గ్రామం ఎల్లమ్మ ఆలయ సమీపము నందు ఏర్పాటు చేసిన సర్పంచ్ తలారి అరుణ నాగేష్ కుటుంబానికి చెందిన తలారి నాగేష్ వేలం పాటలో రూ. 1,20,000లు పాడి స్వామి వారి లడ్డూను దక్కించుకున్నారు. లీలావతి వృద్ధాశ్రమం సమీపము నందు ఏర్పాటు చేసిన వినాయకుని లడ్డూ ధర లక్షలు పలకడం మరో విశేషం. పరిమి విజయ సింహ నాయుడు రూ. 1.5లక్షపి వేలం పాటలో పాడి లడ్డూను దక్కించుకోవడం విశేషం.

## ట్రాన్స్ఫార్మర్ లోని రాగి వైరు దొంగతనం



కనేకల్లు, మేజర్ న్యూస్ : కనేకల్ మండల పరిధిలోని గంగలాపురం గ్రామం పొలంలో శనివారం రాత్రి గుర్తు తెలియని దుండగులు ట్రాన్స్ఫార్మర్ ని పగలగొట్టి లోపల ఉండే రాగి వైరును దొంగలించారు. దీని వలన రైతులకు మోటర్లాడక ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ట్రాన్స్ఫార్మర్ లోని రాఘవయ్యలను దొంగలించుతున్న దొంగలు గతంలో కూడా చాలాసార్లు దొంగలించారు. దొంగలను అధికారులు పట్టుకొని ప్రజలకు అన్నం పేట్టే రైతుకు అండగా నిలబడాలని మరోసారి మండలంలో ట్రాన్స్ఫారం లోని రాగి వైరు దొంగతనాలు కాకుండా పోలీసులు చర్యలు చేపట్టాలని మండల రైతులకు కోరుతున్నారు. ట్రాన్స్ఫార్మర్ ఎస్టిమేషన్ వేసి పై అధికారులకు నివేదిక అందిచ్చామని రెండు రోజుల్లో ట్రాన్స్ఫార్మర్ రైతులకు అందిస్తామని ఏఈ తెలిపారు.

## బెలుగుప్ప తండాలో వినాయక నిమజ్జనం

### లడ్డు వేలం రూ.10వేలు పలికిన ధర





బెలుగుప్ప, మేజర్ న్యూస్ : బెలుగుప్ప తండాలో వినాయక పండుగ చివరి రోజు ఆదివారం వినాయకుని లడ్డు వేలం వేయడం జరిగింది స్థానిక బెలుగుప్ప తాండ లో దుర్గమ్మ గుడి వినాయక మంటపంలో వినాయకుని లడ్డు భక్తుల నడుమ ఆలయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో వేలంపాట నిర్వహించారు. ఈ వేలంపాటలో గ్రామానికి చెందిన ఎంప్లాయిస్ ప్రెసిడెంట్ ఎన్. భీమా నాయక్ రూ. 10000లు దక్కించుకున్నారు. అనంతరం ప్రత్యేకంగా అలంకరించిన ట్రాక్టర్లులో వినాయకుడి వుంచి భక్తులు నడుము వాయిద్యాలతో వినాయకుని పాటలతో యువకులు నృత్యాలు చేసుకుంటూ వినాయకుని నిమజ్జనం చేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా ఎస్సై శివ ఏఎస్ఐ రాందాస్ బందోబస్తు ఏర్పాటు చేశారు.

# సంపద సృష్టిస్తాడు

▸▸ మొదటి పేజీ తరువాయి




విద్యుత్ శాఖ పరిధిలో ఏ అక్రమ పనులు పాల్పడాలన్న ఇతని ప్రమేయం లేనిది ఏ మాత్రం ముందుకు కదలని పరిస్థితి నెలకొంది. విద్యుత్ శాఖకు సంబంధించి ఏఈ స్థాయి నుంచి బీఈ స్థాయి వరకు అందరికీ మామూలు అందించడంలో ఇతను ఆరితేరాడు. అక్రమ దందా ను పెట్టడంలో సిద్ధ హస్త కలను సొంతం చేసుకున్నాడు. ఏ డివిజన్ ఏ సర్కిల్ కార్యాలయానికి వెళ్లిన తన పేరు మారుమోగేలా చేసుకోవడం వారి వద్ద ఉన్న గల్లా పెట్టాలను గడగడలాడించే గొప్ప ఆర్థికవేత్తగా పేర్లు సాధించుకున్నాడు. అక్రమ బిల్లులు చేయడంలో అత్యంత చాకచక్యంగా వ్యవహరిస్తూ కిందిస్థాయి ఉద్యోగుల నుంచి పై స్థాయి వరకు అందరికీ వాటి రుచిని చూపించిన గొప్ప మహా కళాకారుడు ప్రస్తుతం విద్యుత్ శాఖలో ఇతని పేరు తెలియని వారు ఉండరు. ఎటు చూసినా గళ్ళపెట్టలు కడగడలాడించి వారికి నిత్య కళ్యాణం పచ్చ తోరణం అందించే దిశగా ఇతని వ్యవహారం ఉంటుంది. విద్యుత్ శాఖకు సంబంధించి ఏ డివిజన్కు ఇతను పనిచేసిన ఆ ప్రాంతంలో ఇతని వ్యవహారం అత్యంత కీలకంగా ఉంటుందని తీవ్రమైన విమర్శలు ఉంటున్నాయి. వారి చేజేతుల సంపాదించి పెట్టడంలో ఇతను కళాకారుడిగా తనను తారు మలుచుకున్నాడు. డివిజన్ పరిధిలో ఎలాంటి అక్రమ సంపాదన అయిన ఇతని చేయిపడందే ముందుకు సాగదని నానుడి పెద్ద ఎత్తున వినిపిస్తున్నాయి. ఏకంగా సాధారణ దినాలలో పని చేయడమే కాకుండా సెలవు దినాలలో అక్రమ సంపాదనకు ఆయా ప్రాంతాలలో ఉన్న ప్రధాన కార్యాలయాలను కేంద్రంగా మార్చుకొని ఏకంగా అక్రమ బిల్లులకు తన పనితనంతో పూర్తి సహాయ సహకారాలను అందిస్తుంటాడు. అతని పేరు చెబితేనే అధికారులు తమ డివిజన్ కు వేయండి తమ డివిజన్కు అందించండి అంటూ హాట్ కేక్ లాగా మారిపోయాడు. ఇటీవల కూడా నగరంలో ప్రధాన విద్యుత్ శాఖ కార్యాలయంలో సెలవు దినాలలో పనిచేస్తూ గుర్తుచేపుడు కాకుండా తప్పించుకో పోయిన ఆ ఘనుడి వివరాలు మరిన్ని తర్వాతి కథనంలో ప్రచురిద్దాం.

# గూగూడులో భో "మాయ"!

▸▸ మొదటి పేజీ తరువాయి




ఆలయ ప్రాంగణంలో సీసీ కెమెరాలు ఉన్న స్వామివారి హుండీ నీ అపహరించిన ఆ దొంగలను పట్టుకోలేదు. దీనికి తోడు అక్కడ ఏం జరగలేదు అంతా బాగుందని అధికారులకు అధికారులే వంత పాడడం ఒకింత భక్తాదులను అసంతృప్తికి గురి చేసిందని చెప్పక తప్పడం లేదు. ఇక భూదానాల విషయానికొస్తే ఇప్పటిదాకా దేవుని పేరు మీద సమర్పించిన ఆ భూముల మీద వస్తున్న ఆదాయం ఎక్కడికి వెళుతుంది? "మేజర్ న్యూస్" ఎంతో పగడ్బందీగా నిర్వహించిన దర్యాప్తులో ఎన్నో నమ్మలేని నిజాలు వెలుగులోకి వస్తున్నాయి. ఓ టిడిపి నాయకుడు స్వామివారి ఆదాయాలన్నిటిని కడుపునిండా భోంచేస్తూ పబ్బం గడుపుతున్నట్లు "మేజర్ న్యూస్" కి అత్యంత సన్నిహిత వర్గాల ద్వారా అందిన సమాచారం, మరి ఆ నాయకుడు ఎవరు అసలు స్వామివారికి ఎన్ని ఎకరాల భూమి భక్తులు దారాదత్తం చేశారు, అవి ప్రస్తుతం ఎవరి ఆధీనంలో ఉన్నాయి, ఇలాంటి ఎన్నో నిజాలను "మేజర్ న్యూస్" వెలుగులోకి తెచ్చే ప్రయత్నం చేస్తుంది.

### మహిళల అభ్యున్నతిలో అద్భుత ఫలితాలిస్తున్న

# సూపర్‌సిక్స్ పథకాలు

▸▸ మొదటి పేజీ తరువాయి

చెక్కులను ఎమ్మెల్యే అందజేశారు. మండల పరిధిలో మొత్తం 236సంఘాలు ఉండగా.. 1700మంది మహిళలకు లబ్ధి చేకూరనుంది. అనంతరం ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ చిత్రప టాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ ఇచ్చిన మాట ప్రకారం సూపర్ సిక్స్ హామీలు అమలు చేసి ధైర్యంగా ప్రజల్లోకి వస్తున్నామన్నారు. రాష్ట్రంలో ఏ మహిళను కదిలించినా సంతోషం కనిపిస్తోం దన్నారు. మహిళల విద్యాభివృద్ధికి 2004 లోనే సైకిళ్లను పంపిణీ చేసిన ఘనత చంద్రబాబుకే దక్కుతుందన్నారు. సూపర్ సిక్స్ పథకాలు మహిళల అభ్యున్నతిలో అద్భుత ఫలితాలు ఇస్తున్నాయని.. సూపర్ సిక్స్ అని చెప్పి, సూపర్ హిట్ చేసి చూపించామన్నారు. ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించడంలో చంద్రబాబు నాయుడు చారిత్రాత్మక నిర్ణయం తీసుకున్నారన్నారు. ఉచిత బస్సు ప్రయాణంపై మహిళలు చాలా ఆనందంగా ఉన్నారన్నారు. గత వైసీపీ ప్రభుత్వంలో ఏ రోజైనా ధైర్యంగా ఇలా జనంలోకి వచ్చారా అని నిలదీశారు. మాజీ ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి ప్రభుత్వంపై నిత్యం విష ప్రచారం చేయడమే పనిగా పెట్టుకున్నారన్నారు.

కార్యక్రమం అనంతరం ఎమ్మెల్యే సునీత మహిళలతో కలిసి ఆర్టీసీ బస్సులో ప్రయాణం చేశారు. అనంతపురం నుంచి కళ్యాణదుర్గం మార్గంలో కురుగుంట వరకు మహిళలతో మాట్లాడుతూ జీరో ఫేర్ టికెట్ తీసుకున్నారు. ఈ సందర్భంగా మహిళలతో వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఏ పిడి శైలజ, వెలుగు ఏరియా కోఆర్డినేటర్ సుభద్రమ్మ, ఏపీఎం రవికుమార్, టిడిపి మండల నాయకులు, కార్యకర్తలు, అధికారులు. పాల్గొన్నారు.

## ఆవులన్న గ్రామంలో కోలాహలంగా వినాయకుల నిమజ్జనం



బెలుగుప్ప, మేజర్ న్యూస్ : ఆవులన్న గ్రామంలో వినాయక చవితి వేడుకలు ఆదివారం ఘనంగా ముగిసాయి. స్థానిక పయ్యావుల వీధిలో వినాయకునికి ఉదయం స్వామి వారికి ప్రభాత సేవ, అర్చన, మంగళహారతి నిర్వహించి మధ్యాహ్నం వచ్చిన భక్తులకు ఐరన్ మార్ట్ బాలసుబ్బయ్య తండ్రి వెంకటస్వామి అన్నదానము కార్యక్రమం నిర్వహించారు. సాయంత్రం ఐదు గంటలకు ఆవులన్న గ్రామంలో ప్రత్యేకంగా అలంకరించిన ట్రాక్టర్లలో వినాయకుని విగ్రహము వుంచి పురవీధుల గుండా మహిళలు పెద్దలు, యువకులు, అనే భేదం లేకుండా ప్రతి ఒక్కరు ఒకరు ఒకరు రంగులను పూసుకుంటూ డ్రమ్స్ లు తప్పెట్లతో వినాయక పాటలకు అనుగుణంగా మహిళలు యువత నృత్యం చేసుకుంటూ పురు వీధుల గుండా వినాయకులను ఊరేగింపు ద్వారా చెరువులో వినాయకులను నిమజ్జనం చేయడం జరిగింది. ఏ లాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎస్ఐ శివ, ఏఎస్ఐ రాందాస్ పోలీసులతో బందోబస్తు నిర్వహించారు.

## వినాయక నిమర్జనం

### వందలాదిగా తరలివచ్చిన ప్రజలు



కనేకల్లు, మేజర్ న్యూస్ : కనేకల్ మండల కేంద్రంలోని శ్రీ చిక్కనేశ్వర స్వామి దేవాలయం నందు శ్రీ చికనేశ్వర వినాయక ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ప్రతిష్టించిన శ్రీ వినాయక స్వామికి ఐదు రోజులుగా ప్రత్యేక పూజలు నిర్వహిస్తూ ఐదవ రోజైన ఆదివారం సాయంకాలం శ్రీ వినాయక స్వామి విగ్రహాన్ని ట్రాక్టర్ పై ఉంచి ప్రత్యేకంగా అలంకరించి మేళా తాళాలతో డీజే సౌండ్లతో పట్టణ ప్రధాన వీధుల గుండా గ్రామీణ బ్యాంకు మీదుగా దిగువ గేర్ వరకు వెళ్లి రామనగరం మీదగా తుంగభద్రా హెచ్ఎల్సీ కాలువ నందు నిమజ్జనం నిర్వహించారు. ఈ నిమజ్జన కార్యక్రమంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా రెవెన్యూ పోలీసులు ఫైర్ డిపార్ట్మెంట్ అధికారులు హెచ్ఎల్సీ కాలువ దిగే చుట్టూ కట్టెలను అడ్డం కట్టి గట్టి బందోబస్తు మధ్య నిమర్జనం నిర్వహించారు.

## ఉరి వేసుకుని వ్యక్తి ఆత్మహత్య

శెట్టూరు, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని ఆదివారం అనుంపల్లి గ్రామానికి చెందిన బోయ అశోక్ అలియాస్ నరేంద్ర (27) అను అతను అనుపల్లి గ్రామంలో చాకలి వీరభద్రప్ప పొలంలో ఉన్న ముళ్ళకంప చెట్టుకు తాడుతో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకోవడం జరిగింది. మృతుని యొక్క తండ్రి బోయ బొమ్మలింగప్ప పోలీస్ స్టేషన్కు వచ్చి ఫిర్యాదు చేయగా సదురు ఫిర్యాదుపై పోలీసులు కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నారు.

# ఊరు వాడ గొలుసు దుకాణాలు...

ఉరవకొండ, మేజర్ న్యూస్ : గత వైకాపా ప్రభుత్వ పాలనలో నాసిరకం మద్యంతో పాటు అధిక ధరలకు విక్రయాలు జరిపి ప్రజల ప్రాణాలను హరించేస్తున్నారని అప్పటి ప్రతిపక్ష తెదేపా కన్నెర్ర చేసింది. వారితో పోల్చితే తాము వారికి తక్కువ కాదన్న రీతిలో అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వ నేతలు మద్యం అమ్మకాల్లో అవకతవకలకు పాల్పడుతున్నారు. మమ్మల్ని అడిగేవారు లేరన్న దుస్సాహసంతో లైసెన్స్ దారులు బెల్టు దుకాణాలను ప్రోత్సహిస్తున్నారు. వాటిని నియంత్రించాల్సిన ఎక్సైజ్ అధికారులు పట్టించుకోవడం వదిలేశారు. దీంతో దుకాణాల నిర్వాహకులు తమకు అడ్డే లేదన్న ధోరణి ప్రదర్శించడంతో ఎక్సైజ్ పరిధిలోని ప్రతి గ్రామంలో గొలుసు దుకాణాలు మూడు పువ్వులు, ఆరు కాయలుగా కొనసాగుతున్నాయి . గొలుసు దుకాణాలకు అడ్డకట్టు వేయాల్సిన ఎక్సైజ్ అధికారులకు నెల నెల మామూళు అందడంతో వారు పట్టించుకోవడం వదిలేశారన్న విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. అదనపు ఆదాయానికి అలవాటు పడ్డ ఎక్సైజ్ అధికారులు చూచి చూడనట్లు వ్యవహరించడంతో గొలుసు దుకాణాలు పట్టణం , గ్రామం తేడా లేకుండా పుట్టుగొడుగుల్లా పుట్టుకొస్తున్నాయి . లైసెన్స్ దుకాణాలు ఉదయం 10 నుంచి రాత్రి 10 గంటల వరకు మాత్రమే తెరుచుకోవాలన్నది ప్రభుత్వ నిబంధన . అయితే సమయపాలనతో మాకేంటి అన్న ధోరణితో లైసెన్స్ మద్యం దుకాణాలు ఉదయం 8 గంటలకే దర్శనమిస్తున్నాయి . గ్రామాల్లో బెల్టు నిర్వాహకులు రాత్రి పగలు , వేళా పాలా తేడా లేకుండా మద్యం విక్రయాలు జరపడంతో మహిళలు సైతం అసహ్యించుకుంటున్నారు. వీటిని నియంత్రించాల్సిన ఎక్సైజ్ అధికారులు చోద్యం చూస్తున్నారు . ఉరవకొండ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో అనుమతులు కలిగిన 7 మద్యం దుకాణాలు ఉన్నాయి . ఆమిద్యాల గ్రామంతో కలిపి పట్టణంలో 5 మద్యం దుకాణాలు, విడపనకల్లు మండల కేంద్రంతో పాటు పాల్తూరులో ఒక్కొక్కటి చొప్పున రెండు దుకాణాల్లో మద్యం అమ్ముకునేందుకు లైసెన్స్ దారులు అనుమతులు కలిగి ఉన్నారు . ఈ నేపథ్యంలో మద్యం విక్రయాలు భారీగా పెంచుకొని సొమ్ము చేసుకునేందుకు దుకాణదారులు అడ్డదారుల్లో గ్రామ గ్రామాన గొలుసు దుకాణాలకు తలుపులు తీశారు. ఈ క్రమంలో పుట్టుగొడుగులను మించి ఊరు వాడ తేడా లేకుండా బెల్టు దుకాణాలు పుట్టుకొస్తున్నాయి. గ్రామాల్లో గొలుసు దుకాణాల నిర్వాహకుల నుంచి లైసెన్స్ దారులు ముందస్తుగా నచ్చిన కాటికి రూ లక్షల్లో అడ్వాన్సులు తీసుకుని వారికి మద్యం సరఫరా చేస్తున్నారు. ఎక్సైజ్ పరిధిలో ఉరవకొండ మండలంలోని షేక్షాన్నిపల్లి, చిన్న ముష్టూర్ , నేరమెట్ల , రాకెట్ల, నింబగల్లు, వెలిగొండ , విడపనకల్లు మండల పరిధిలో కొత్తకోట, గడేకల్, చీకులగురికి , హావలిగి , కరకముక్కల, కొట్టాలపల్లి, వేల్పుమడుగు తదితర గ్రామాల్లో గొలుసు దుకాణాలు వ్యదేచ్ఛగా కొనసాగుతున్నా ఎక్సైజ్ అధికారులు పట్టించుకోవడం లేదు. గొలుసు నిర్వాహకులు ఒక్కో బాటిల్ నుంచి రూ 10 నుంచి రూ 20 వరకు అదనంగా దోచేస్తూ నిరుపేద, మధ్యతరగతి కుటుంబాల జీవితాలను ఛిద్రం చేస్తున్నారు . మామూళ్ల మత్తుకు అలవాటుపడ్డ అబ్కారీ అధికారులు కూటమి ప్రభుత్వాన్ని అప్రతిష్ట పాలు చేస్తున్నారన్న ఆరోపణలు అధికార పార్టీ నాయకుల నుంచే వ్యక్తం అవుతున్నాయి . గొలుసు దుకాణాలను కట్టడి చేసి , లైసెన్స్ మద్యం దుకాణాలు సమయపాలన పాటించే విధంగా ఎక్సైజ్ అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# బై బై వినాయక..

**● ఘనంగా నిమజ్జనోత్సవం ● డప్పులు, వాయిద్యాలు, డీజేల మధ్య ఊరేగింపు ● గంగమ్మ ఒడికి చేరిన గణపయ్యలు**

రాయదుర్గం, మేజర్ న్యూస్: గత ఐదురోజులుగా కొలువుదీర్చిన వినాయకులకు ఆయా కమిటీలు బైబై చెప్పి ఆదివారం నిమజ్జనం చేయడంతో గణపయ్యలు గంగమ్మ ఒడికి చేరారు. పట్టణంలోని వినాయక సర్కిల్, అజీజియా టాకీస్, తేరువీధి, గంగమ్మ బావి, తారాజిన్న , బళ్ళారి రోడ్డు, శాంతినగర్, ఎన్టీఆర్ కాలనీ, చర్చి ఏరియా, ఓబుళాచారి రోడ్డు, రాజీవ్ గాంధికాలనీలో కొలువు దీర్చిన సుమారు 25 పెద్ద విగ్రహాలు, 25 దాకా చిన్నపాటి విగ్రహాలను ఆయా కమిటీల సభ్యులు ట్రాక్టర్లలో గణపయ్యలను ఉంచి ఊరేగించారు. ఈ సందర్భంగా యువకులు రంగులు పూసుకుని, ఊరేగింపులో చిందులు వేసి సంబరాలు జరుపుకున్నారు. నిమజ్జమనం సందర్భంగా డప్పులు, వాయిద్యాలు, డీజే మైకుల సౌండ్ తో పట్టణం మారుమోగింది. వివిధ ఆకృతుల్లో కొలువుదీరి నిమజ్జనానికి వెళుతున్న విగ్రహాలను పట్టణ ప్రజలు వీనులవిందుగా తిలకించారు. ఈ నిమజ్జనోత్సవం రాత్రి 11 గంటల వరకు జరిగింది. కాగా కొలువు దీర్చిన కొన్ని విగ్రహాలు



3వ రోజు(శుక్రవారం) నిమజ్జనం చేశారు.

**నాన్ చెరువులో నిమజ్జనం:** ప్రతి సంవత్సరం వినాయక విగ్రహాలను పట్టణం మరియు రాయదుర్గం మండల పరిధిలోని విగ్రహాలను కణేకల్లు హెచ్చెల్సీ లో నిమజ్జనం చేయడం ఆనవాయితీ. అయితే ఈ సంవత్సరం వర్షాలు కురవడంతో పట్టణ సమీపంలోని నాన్ చెరువులో చిన్న విగ్రహాలను నిమజ్జనం చేయగా, పెద్ద విగ్రహాలను కణేకల్లు సమీపంలోని హెచ్చెల్సీ కెనాల్ కు తరలించి గణపయ్యలను నిమజ్జనం చేశారు. ఈ శోభాయాత్రలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా అర్బన్ సీఐ జయానాయక్ ఆధ్వర్యంలో పోలీసులు పటిష్టంగా బందోబస్తు నిర్వహించారు.






# ప్రభుత్వ ఆసుపత్రిలో సిబ్బంది కొరతతో

## రోగులు ఎక్కువ... సిబ్బంది తక్కువ...

## సీజనల్ రోగాలతో కిటకిటలాడుతున్న ఆసుపత్రి

కనేకల్లు, మేజర్ న్యూస్ : కనేకల్ పట్టణంలోని ప్రభుత్వాసుపత్రి నందు గత 10రోజుల నుండి కురుస్తున్న వర్షాలకు రోజు వందల కొద్ది రోగులు ప్రభుత్వ ఆసుపత్రికి క్యూ కట్టారు. ఆస్పత్రి చిన్నది కావడంతో రోగులు బయట వరకు కిలో నిలబడాలన్న పరిస్థితి ఏర్పడింది. దీనికి తోడు ప్రభుత్వ ఆసుపత్రిలో సిబ్బంది కొరత వలన డాక్టర్లు నానా తంటాలు పడుతున్నారు. గత ఏడాదిలో ప్రభుత్వాసుపత్రికి రావాలంటేనే ప్రజలు భయపడేవారు డాక్టర్ ఎవరు అందుబాటులో ఉండేవారు కాదు. ఈ ఏడాది డాక్టర్స్ అందుబాటులో ఉన్నందువల్ల ప్రభుత్వాసుపత్రికి ప్రతిరోజు రోగుల సంఖ్య విపరీతంగా పెరుగుతున్న వలన, వర్షాకాలతో ప్రజలు చిన్నపిల్లలు ప్రతి ఒక్కరికి తలనొప్పి జ్వరము జలుబు కాళ్ళు నొప్పులతో ప్రతిరోజు వందల్లో రోగులు హాస్పిటల్ కి వస్తున్నారు, చిన్న పెద్ద తేడా లేకుండా ప్రభుత్వ ఆసుపత్రిలో వందలకొద్దీ రోగులు తరచూ వస్తున్నారు. ఉదయం నుంచి రాత్రి వరకు ఈ ప్రభుత్వాసుపత్రి నందు రోగులు తగ్గట్టుగా స్టాఫ్ లేదు, ప్రభుత్వ ఆసుపత్రిలో డాక్టర్లు ప్రజలకు అందుబాటులో ఉండడం వలన ప్రభుత్వ ఆసుపత్రి పై రోగులకు ప్రజలకు నమ్మకం ఏర్పడింది. ఇదే విషయం డాక్టర్ షరీఫ్ నీ అడుగగా, సీజనల్ రోగాల వలన గత పది రోజుల నుండి రోగుల సంఖ్య విపరీతంగా పెరిగిందన్నారు.

ఆసుపత్రి నందు రోగుల తగ్గట్టుగా స్టాఫ్ లేనందున చాలా ఇబ్బందికరంగా అవుతున్నదని, ఒక డాక్టర్ తక్కువుగా ఉన్నారు. ఒక హెడ్ నర్స్ లేరు, ఇద్దరు స్టాఫ్ నర్సులు కూడా లేరు, ముఖ్యంగా చిన్నపిల్లల డాక్టర్ అసలే లేరు. మొత్తంగా 50శాతం సిబ్బందితోనే వైద్యం ప్రజలకు అందిస్తూ ఆసుపత్రిని నడుపుతున్నామని అన్నారు. ఇదిగాక భవనం కూడా చాలా చిన్నది కావడంతో రోగులకు కూర్చోవడానికి నిలబడడానికి వీలులేని పరిస్థితిగా తయారైందని అలాగే ఉన్న సిబ్బందితోనే అందరూ కలిసి వైద్య సేవలు అందిస్తున్నామని డాక్టర్ షరీఫ్ తెలిపారు. ఇకనైనా జిల్లా అధికారులు ఇది గమనించి కనేకల్ ప్రభుత్వ ఆసుపత్రికి పూర్తిస్థాయి డాక్టర్లను సిబ్బందిని నియమించి ప్రజలకు ప్రభుత్వ ఆసుపత్రిలో సంపూర్ణ వైద్యం అందేదారులు చూడాల్సిన బాధ్యత జిల్లా అధికారులపై ఎంతైనా ఉంది.

# దొనస్వామికి నివాళులర్పించిన మాజీ ఎంపీ తలారి రంగయ్య



కళ్యాణదుర్గం టౌన్, మేజర్ న్యూస్ : కళ్యాణదుర్గం రూరల్ పరిధిలోని గుబనపల్లి వైసిపి నాయకుడు దొనస్వామి నిన్న రాత్రి అనారోగ్యానికి గురై మృతి చెందారు. దొనస్వామి మృతి సమాచారం తెలుసుకున్న మాజీ ఎంపీ తలారి రంగయ్య వారి స్వగృహంలో మృతదేహానికి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులకు భగవంతుడు ధైర్యాన్ని ప్రసాదించి, ఆ కుటుంబానికి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అన్ని విధాలకు అండగా ఉంటాదని తలారి రంగయ్య స్పష్టం చేశారు. అనంతరం దొనస్వామి అంత్యక్రియలను వైసీపీ పార్టీ నాయకులు దగ్గరుండి చూసుకోవాలని కార్యకర్తలకు నాయకులకు తలారి రంగాన్ని సూచించారు. ఈ కార్యక్రమంలో శెట్టూరు కన్వీనర్ ఎం హెచ్ రాయుడు, బిక్కి హరి, పట్టణ కన్వీనర్ సుధీర్, కంబదూర్ జెడ్పిటిసి గుద్దెళ్ళ నాగరాజు, అంజి మండల కన్వీనర్లు ఎమ్మార్పీఎస్ నాయకులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# ఎస్.టి.డి బూత్ శ్రీకాంత్ ఆత్మహత్య



కళ్యాణదుర్గం టౌన్, మేనేజర్ న్యూస్ : పట్టణంలోని ఎస్టిడి బూత్ నిర్వాకుడు శ్రీకాంత్ అనే వ్యక్తి ఆదివారం ఆత్మహత్య చేసుకున్నట్లు పట్టణ సీఐ యువరాజ్ తెలిపారు. సీఐ యువరాజ్ వివరాలు ఇలా ఉన్నాయి. పట్టణంలోని గత 25 సంవత్సరాల నుండి ఎస్.టి.డి బూత్ నిర్వహించుకుంటూ పట్టణంలో జీవనం గడుపుతున్న మఠం శ్రీకాంత్ అనే వ్యక్తి ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఫ్యానుకు తాడుతో ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడినట్లు సీఐ యువరాజ్ తెలిపారు. బంధువులు తెలిపిన వివరాలు ఇలా... ఆర్థిక ఇబ్బందులు ఎక్కువ కావడంతో, వ్యాపారాలు లేక, ఆర్థికంగా ఎక్కువ ఒత్తిడి ఉన్నందువలన మరణించినట్లు బంధువులు తెలిపారు. ఇతని ఆత్మహత్యకు కారణాలపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ యువరాజ్ తెలిపారు.

# వీరశైవ రాష్ట్ర కార్పొరేషన్ మహిళా అధ్యక్షురాలు దంపతులను సన్మానించిన కనేకల్ వీరశైవ సంఘం సభ్యులు



కనేకల్లు, మేజర్ న్యూస్ : వీర శైవ ఆంధ్రప్రదేశ్ మహిళా కార్పొరేషన్ అధ్యక్షురాలుగా నూతనంగా ఎన్నికైన స్వప్నకి కనేకల్ మండలం వీరశైవ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం జిల్లా కేంద్రం వారి స్వగృహం నందు నూతన అధ్యక్షురాలు స్వప్న దంపతులకు శాలువా కప్పి పూలమాలతో ఘనంగా సత్కరించారు. వీరశైవ కార్పొరేషన్ ద్వారా ఎన్నికన్నా స్వప్నకి పలువురు అభినందనలు తెలియజేశారు. రాష్ట్రంలో వీర శైవ లు చాలా వెనకబడి ఉన్నారని వీరికి ప్రత్యేకంగా అభివృద్ధి చెందేలా కృషి చేయాలని కోరారు. ఆర్థికంగా వెనుకబడిన వారికి వీరశైవ లింగాయతి కార్పొరేషన్ ద్వారా సంక్షేమ పథకాలను అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కణేకల్ అఖిల భారత వీరశైవ సంఘం అధ్యక్షుడు దండిన చిదానంద, నేషనల్ కమిటీ మెంబర్ మరియప్ప, శరవన్న గౌడ, మహేష్ గౌడ, మృత్యుంజయ స్వామి, పెండేకల్ నాగరాజు, మంజునాథ, బజాజ్ షోరూం తిప్పేస్వామి, ఇంకా పలువురు వీరశైవ సంఘం నాయకులు అందరూ పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధులపై నిర్లక్ష్యం వద్దు

## డాక్టర్ సోమేష్ కుమార్



కుందుర్పి, మేజర్ న్యూస్ : సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు ఎవరు నిర్లక్ష్యం చేయదని ప్రభుత్వ వైద్యాధికారి సోమేశ్ కుమార్ ప్రజలకు పిలుపునిచ్చారు. మండల పరిధిలోని ఎనుముల దొడ్డి పంచాయతీలో పలు గ్రామాలను స్థానిక వైద్యశాఖ సిబ్బందితో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం వర్షాలు కురుస్తుందని సీజనల్ వ్యాధులు పెరిగే అవకాశం ఉందని సీజనల్ వ్యాధుల పట్ల నిర్లక్ష్యం లేకుండా ప్రజలందరూ ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అందులో భాగంగానే మొదటగా తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని వర్షపునూరు నిలువ లేకుండా చూసుకోవాలని సూచించారు. జ్వరం వచ్చినప్పుడు ఆలస్యం చేయకుండా వైద్యున్ని సంప్రదించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్ హెచ్పి హంస వర్ధిని, ఏఎన్ఎం చంద్రప్రభ, మేల్ అసిస్టెంట్ రెడ్డప్ప, స్కూల్ కమిటీ చైర్మన్ బాధపల్లెప్ప, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.








# వాణిజ్య పన్నుల ఉద్యోగులకు అండగా ఉంటా

**ఏపీ ఎన్జీవో అధ్యక్షులు ఆలపర్తి విద్యాసాగర్**

**ప్రభుత్వ ఉద్యోగుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా అలపర్తి విద్యా సాగర్ కృషి**

**వాణిజ్య పన్నుల శాఖ శాఖ నాన్ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భవనారి వెంకటేష్ బాబు**

**రాష్ట్ర సర్వసభ్య సమావేశంలో అలపర్తి సాగర్ కు ఘనంగా సన్మానం**

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో వాణిజ్య పన్నుల శాఖలో పనిచేసే ఉద్యోగులకు అండగా ఉంటానని ఏపీ ఎన్జీవో అధ్యక్షులు ఆలపర్తి విద్యాసాగర్ పేర్కొన్నారు. ఆదివారం విజయవాడ నగరంలోని ఏపీ ఎన్జీవో కార్యాల యంలో ది వాణిజ్య పన్నుల శాఖ నాన్ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ రాష్ట్ర సర్వసభ్య సమావేశం రాష్ట్ర అధ్యక్షులు భవనారి వెంకటేష్ బాబు ఆధ్వర్యంలో జరిగింది. ఈ సమావేశానికి రాష్ట్రవ్యాప్తంగా 15 డివిజన్ల అధ్యక్ష కార్యదర్శులు కార్యవర్గ సభ్యులు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అధిక సంఖ్యలో హాజరయ్యారు. ది కమర్షియల్ టాక్సెస్ నాన్ గెజిటెడ్ ఆఫీసర్ అసోసియేషన్ కాల పరిమితి(2022-2025) అక్టోబర్ నెలతో ముగియనున్న సందర్భంగా రాష్ట్ర స్థాయి సమావేశం ఏర్పాటు చేసినట్లు అధ్యక్షులు తెలిపారు. సమావేశంలో గడువులోగా ఎన్నికలను నిర్వహించాలని, గెజిటెడ్ హెూదా కలిగిన గూడ్స్ అండ్ సర్వీస్ టాక్స్ ఆఫీసర్స్ ను తిరిగి సంఘంలోకి తీసుకురావడానికి, ప్రస్తుత సంఘాన్ని సర్వీస్ అసోసియేషన్ గా మార్పు చేయాలని, అవసరమైన మేరకు సంఘ బైలాస్ లో మార్పులు చేర్పులు చేయాలని, రాష్ట్ర కౌన్సిల్ సమావేశం ఎన్నికల అనంతరం నిర్వహించాలని ఏకగ్రీవంగా ఆమోదిస్తూ తీర్మానించారు. సంఘం జమాకర్చులు ఆమోదిస్తూ ఏకగ్రీవంగా తీర్మానం చేశారు. ఏపీ ఎన్జీజీవో అధ్యక్షులు అలపర్తి విద్యాసాగర్ పర్యవేక్షణలో రాష్ట్ర సంఘ ఎన్నికలు జరుపుకోవాలని ఏకగ్రీవంగా ఆమోది స్తూ తీర్మానం చేశారు. కార్యక్రమా నికి ముఖ్యఅతిథిగా హాజరైన అఖిలభారత రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సమాఖ్య జాతీయ ఉపాధ్యక్షులుగా ఇటీవలే ఢిల్లీలో జరిగిన సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నికైన అలపర్తి విద్యాసాగర్‌ను కమర్షియల్ టాక్సెస్ నాన్ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు భవనారి వెంకటేష్ బాబు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొపోల్లు సుధాకర్ రావు, రాష్ట్ర కోశాధికారి జివిన్వి రత్నకుమార్ ఆధ్వర్యంలో హాజరైన వివిధ డివిజన్ల, అధ్యక్ష, కార్యదర్శులు, కార్యవర్గ సభ్యులు, ఘనంగా సన్మానించారు. అలాగే ఏపీ ఎన్జీజీవో రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ సీపీ జగదీష్ , ఆల్ ఇండియా ఉమెన్ వింగ్ సభ్యురాలు రాజ్యలక్ష్మిని, విజయవాడ నగర శాఖ అధ్యక్షులు ప్రసాద్ , పశ్చిమ కృష్ణ జిల్లా కార్యవర్గ సభ్యులు దిలీప్ గా, ట్రాన్స్పోర్ట్ డిపార్ట్మెంట్ రాజబాబు ఘనంగా సన్మానించారు. ఈ సమావేశంలో వాణిజ్య పన్నుల నాన్ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు భవనారీ వెంకటేష్ బాబు మాట్లాడుతూ రాష్ట్రంలో లక్షలాది ఉద్యోగుల ఆశాజ్యోతి గా అలుపెరుగని ఉద్యమ నేతగా ఉద్యోగుల సమస్యల పరిష్కారమే తన ధ్యేయంగా నిజాయితీగా నిక్కచ్చిగా పనిచేస్తూ , ప్రతి ఉద్యోగి సమస్యను ఓర్పుగా వింటూ, నేర్పుగా పరిష్కరిస్తున్న అలపర్తి విద్యాసాగర్ రాష్ట్ర ఏపీ ఎన్జీజీవో అధ్యక్షులుగా ఉండడం ఉద్యోగులందరికీ గర్వకారణమని కొనియాడారు. ప్రభుత్వంతో నేర్పుతో ఓర్పుతో ఒక్కొక్క ఆర్థిక సమస్యలను క్రమ పద్ధతిలో పరిష్కరించుకుంటూ ఇప్పటివరకు ఉద్యోగులకు జిపిఎఫ్ ,ఏపీ జి ఎల్ ఐ, రిటైర్డ్ అయిన ఉద్యోగుల సరెండర్ లీవ్ బకాయిలు దాదాపు రూ. 8 వేల కోట్లు ఇప్పించిన ఘనత కూడా ఆలపర్తి విద్యాసాగర్ కు దక్కుతుందని తెలియజేశారు. అలపర్తి విద్యాసాగర్ ఏ జిల్లాకు వెళ్లిన ఉద్యోగులు తమ సమస్యలను నివేదించుకోవడానికి తండోపతండాలుగా స్వచ్ఛందంగా కదిలి వస్తున్నారన్నారు. వాణిజ్య పన్నుల ఉద్యోగుల సమస్యల పరిష్కారం లోను ఎంతో తోడ్పాటు అందిస్తున్నారు. ఈ సమావేశంలో మహిళా ప్రతినిధి రాజ్యలక్ష్మి మాట్లాడుతూ మహిళలకు వాణిజ్య పన్నుల నాన్ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ లో సముచిత స్థానం కల్పించడం అభినందించదగినదని కొనియాడారు. ఆర్గనైజింగ్ సెక్రటరీ జగదీష్ మాట్లాడుతూ వాణిజ్య పనుల ఉద్యోగులు ఎప్పుడు కూడా ఏపీ ఎన్జీవో సంఘంతో మమేకమయ్యే పని చేస్తున్నారని, వెంకటేష్ బాబు సుధాకర్ రావు, రత్నకుమార్ వారి కార్యవర్గ సభ్యులు నిత్యం ఏపీ ఎన్జీవో సంఘం కార్యక్రమాలలో చురుగ్గా పాల్గొంటున్నారని అభినందించారు. ఈ సమావేశంలో ఆత్మీయ సన్మాన గ్రహీత అయిన ఏపీ ఎన్జీజీవో రాష్ట్ర అధ్యక్షులు అలపర్తి విద్యాసాగర్ మాట్లాడుతూ భవనారి వెంకటేష్ బాబు, కొపోల్లు సుధాకర్ రావు ఆధ్వర్యంలో పనిచేస్తున్న వాణిజ్య పన్నుల నాన్ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ ఒకవైపు ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ, మరొకవైపు ఏపీ ఎన్జీజీవో ఇచ్చే పిలుపుమేరకు అనేక కార్యక్రమాలలో ఆయా డివిజన్లో వారి కార్యవర్గ సభ్యులు, సభ్యులు ఎంతో ఉత్సాహంగా పాల్గొంటూ పనిచేస్తున్నారు. వాణిజ్య పన్నుల ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి భవనారీ వెంకటేష్ బాబు నిత్యం కృషి చేస్తున్నారని కొనియాడారు. ఆయన ఎప్పుడు వాణిజ్య పన్నుల ఉద్యోగుల సమస్యలను తన దృష్టికి తీసుకువచ్చిన పరిష్కారానికి తన వంతు పాటుపడతానని తెలిపారు. గత 18 సంవత్సరాలుగా భవనారీ వెంకటేష్ బాబు తనకు సుపరిచితుడని తెలియజేశారు. అతని అభ్యర్థన మేరకు వాణిజ్య పన్నుల శాఖలో2025 బదిలీల సమయంలో ఏర్పడ్డ ఇబ్బందులను తొలగించడంలో కూడా వంతు సహకారం అందించానని తెలిపారు. భవనారి వెంకటేష్ బాబుకు సముచిత స్థానం ఉంటుందని కొనియాడారు. ముందస్తు సమాచారం లేకుండా తనను కలిసి మాట్లాడే అతికొద్ది మంది వ్యక్తులలో ఒకరిని తెలియజేశారు. వాణిజ్య పన్నుల సంఘ రాష్ట్ర ఎన్నికలను సజావుగా జరిపించే నాకు అప్పగించిన బాధ్యతను నిజాయితీతో నిర్వహిస్తానని, సకాలంలో ఎన్నికల అధికారులను నియమించి ఎన్నికలను పూర్తి చేస్తానని తెలియజేశారు. ఈ సమావేశానికి హాజరైన వివిధ డివిజన్లు అధ్యక్ష కార్యదర్శులు కార్యవర్గ సభ్యులు ,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు విడివిడిగా ఘనంగా అలపర్తి విద్యాసాగర్ ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో విజయవాడ 1,2 డివిజన్ అధ్యక్షులు ప్రవీణ, నాగార్జున, విజయకాంత్, ఎన్ రవి విజయవాడ 3 డివిజన్ అధ్యక్షులు కె ఆర్ఎస్ గణేష్, అడపా రవి, ముని కుమార్ , కార్యవర్గ సభ్యులు పర్యవేక్షించారు.

## తెలుగుదేశం పార్టీ చేస్తున్న అభివృద్ధిని ఓర్వలేక, ఎమ్మెల్యేపై నిందలు వేస్తున్న వైకాపా నాయకులు

**రైతులకు అండగా నిలబడాలని అత్యుత్తమంగా ఆలోచన చేసే వ్యక్తి**

**ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు**

**అవినీతి అక్రమాలకు పాల్పడకుండా అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తున్న వ్యక్తిపై నిందలు వేయడం మానుకోండి**

**కళ్యాణదుర్గం టౌన్, మేజర్ న్యూస్ :** మా ప్రాంత రైతు కష్టాలను తెలుసుకొని వారికి అండగా నిలబడేందుకు అన్ని రకాలుగా చర్యలు తీసుకుంటున్నటువంటి ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు పై వైసీపీ నాయకులు అనవసరపు మాటలతో నిందలు వేయడం, మానుకోవాలని కళ్యాణదుర్గం టీడీపీ నాయకులు హెచ్చరించారు. ఆదివారం ప్రజావేదికలో టీడీపీ నాయకులు, మండల పార్టీ అధ్యక్షులు ధనుంజయ, శివన్న, టీఆర్ తిప్పేస్వామి, సింగిల్ విండో అధ్యక్షులు మల్లిపల్లి నారాయణ, సర్పంచులు బొజ్జన్న, కుమార్, లాల్ కృష్ణ, మార్కెట్ యార్డు డైరెక్టర్ ధను నాయక్, మాజీ జడ్పీటీసీ గురుప్రసాద్, మాజీ సర్పంచులు చట్టం రామాంజనేయులు, రాఘవేంద్ర బాబు, రాష్ట్ర తెలుగుయువత కార్యనిర్వాహక కార్యదర్శి కొండాపురం అనిల్ చౌదరి, అచ్చువల్లి తిప్పేస్వామి, రామ్మూర్తి నాయుడు, వెట్టి హనుమంతరాయుడు, మురళి టీడీపీ నాయకులు మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా టీడీపీ నాయకులు మాట్లాడుతూ ఉన్నతమైన వ్యక్తిత్వం కలిగిన నాయకులుగా తీర్చిదిద్దడంలో తెలుగుదేశం పార్టీకి మించి ఏ పార్టీని లేదని దేశంలో ఎంతోమంది ఉన్నతమైన నాయకులుగా తీర్చిదిద్దిన ఘనత తెలుగుదేశం పార్టీకి మాత్రమే ఉందని ప్రస్తుత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకులు, కార్యకర్తలను సరైన మార్గంలో నడిపిస్తున్నారని అన్నారు. తెలుగుదేశం పార్టీ చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్చుకోలేని వైసీపీ




నాయకులు ఎమ్మెల్యే మీద అనవసరపు మాటలు మాట్లాడుతూ అభివృద్ధికి ఆటంకంగా మారుతున్నారని ఇలాంటి పద్ధతులు మానుకోవాలని హెచ్చరించారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఆశయ సాధన కోసం తెలుగుదేశం పార్టీ పనిచేస్తుందని, ఎన్నో ఏళ్లుగా కాంగ్రెస్ కనుసనల్లో రాష్ట్రం నడుస్తుంటే తెలుగువారి ఆత్మగౌరవం కోసం పార్టీని స్థాపించిన నందమూరి తారక రామారావు తొమ్మిది నెలల్లోనే కాంగ్రెస్ పార్టీని బంగాళాఖాతంలో కలిపిన విషయం గుర్తుంచుకోవాలన్నారు. కొత్తగా నాయకులుగా ఎదుగుతున్న వారు రాజకీయంలో విలువలు నేర్చుకోవాలని మంచి నడవడికతో రాజకీయాలు చేయడం అలవర్చుకోవాలని సూచించారు. మా ఎమ్మెల్యే మంచి రైతుబిడ్డ, అందరివాడు, మంచికి మారుపేరు కలిగిన వారు పేదలకు సాయం చేసే గుణం కలిగిన నాయకుడు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలతో ఎన్నో అవార్డులు అందుకున్న గొప్ప వ్యక్తి. వెనుకబడిన కళ్యాణదుర్గం ప్రాంతాన్ని అభివృద్ధి బాటలో నడపాలన్న లక్ష్యంతోనే ఈ ప్రాంతాన్ని ఎంచుకుని ఇక్కడ అభివృద్ధికి బాటలు వేశారన్నారు. ఆయన సొంతంగా కొన్ని కోట్లు ఖర్చుపెట్టి అభివృద్ధికి నాంది పలికారన్నారు. ఈ ప్రాంతంలో ఎక్కువ మంది యువత ఉపాధి, ఉద్యోగ అవకాశాలు లేక ఇబ్బందులు పడుతున్న విషయాన్ని గుర్తించి వారికోసం శిక్షణ కేంద్రాలు ఏర్పాటు చేసి ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నారు. అలాంటి వారిపై విమర్శలు చేయడం తగదని వైకాపా నాయకులకు హెచ్చరికలు జారీ చేశారు.



## జిల్లా సమగ్రశిక్ష పిటిఐల సర్వసభ్య సమావేశము

**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** అనంతపురం ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాలలో జిల్లా లోని సమగ్రశిక్ష ద్వారా వివిధ ప్రభుత్వ పాఠశాలల్లో ఆర్ట్, వర్క్, హెల్త్, ఫిజికల్ ఎడ్యుకేషన్, నేత, సంగీతము, నృత్యం వంటి విభాగాల్లో విధులు నిర్వహిస్తున్న పార్ట్ టైం ఇన్స్ట్రక్టర్ల జిల్లా సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సమావేశం లో పి.టి.ఐ. ల పనివేళల సమస్య అయిన హాఫ్ డే సమస్యతో పాటు ఇతరత్ర సమస్యల పై చర్చించారు. కార్యాచరణ ఏర్పరుచుకున్నారు. తమకున్న ఉత్తర్వుల ప్రకారం కేవలం హాఫ్ డే విధులకు మాత్రమే పాఠశాల విధులకు వెళ్లాలని నిర్ణయం తీసుకున్నారు. తమకున్న పని వేళలు హాఫ్ డే మాత్రమే అయితే సంబంధిత అధికారులు హాఫ్ డే ఉత్తర్వులు ఇవ్వకుండా పి.టి.ఐ. లతో అనధికారంగా ఫుల్ డే విధులకు రప్పించుకుంటున్నారు. ఇక మీద ఏది ఏమైనా నిబంధనలు ప్రకారం హాఫ్ డే విధులకే వెళ్తామని నిర్ణయించుకున్నారు. అవసరమైతే పని వేళల విషయంలో కలెక్టర్ ని కలసి విషయం వివరిస్తామని నిర్ణయం తీసుకున్నారు. తదుపరి జిల్లా అధ్యక్షులు గా ఎస్. సాజిద్ బాషా (అనంతపురం), ఉపాధ్యక్షులు గా (ఎం. గురుస్వామి (గార్లదిన్నె), సహాయ కార్యదర్శులు గా గౌతమి (బుక్కరాయ సముద్రం) మృదుల (అనంతపురం), ఎక్సక్యూటివ్ సభ్యులుగా బి. సి. ఓబులేసు (వజ్రకరూరు) నూతనంగా కార్యావర్గంలోకి ఎన్నుకున్నారు.

**స్వచ్ఛ ఆంధ్ర ప్రదేశ్ కార్పొరేషన్ డైరెక్టర్ గా నియమితులైన భవాని రవికుమార్ ని తన క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి, కాపు కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ రాయల్ మురళీమోహన్.**



అనంతపురం విద్య మేజర్ న్యూస్

# బాలింతలకు, వృద్ధులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** మాజీ మంత్రి, దివంగత పరిటాల రవీంద్ర జయంతి పురస్కరించుకొని సామాజిక కార్యకర్త, టిడిపి యువ నాయకులు ఎడపల్లి మంజు ఆధ్వర్యంలో మిత్రబృందం నగరంలో ఆదివారం పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. తొలుత నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో బాలింత వార్డులో బాలింతలకు పండ్లు పంపిణీ చేశారు. అనంతరం కమలానగర్ మహిళా వృద్ధాశ్రమంలో జేఎన్టీయూఏ గురు రాఘవేంద్ర ఆశ్రమంలోనూ బ్రెడ్‌లను అందజేశారు. వారు మాట్లాడుతూ సమాజంలో పేదలు, అనాధలకు, వృద్ధులకు సేవ చేయాలనే ఆలోచనతో మిత్ర బృందం, మరికొందరి సహకారంతో పండ్లు బ్రేడ్లను మిత్ర బృందం, .జయంత్ కుమార్ , జె.మంజు,బత్తలపల్లి మల్లికార్జున, చాకలి హుసేన్ అప్ప, మీసేవ విజయ్, యువరాజు, నాయనపల్లి రవికుమార్, కురుబ మహేష్, షేక్ మహమ్మద్ రఫీ సహకారంతో నిర్వహించారు. ఈ సందర్భంగా పరిటాల రవి ప్రజాసేవా పంథాను స్మరించుకుంటూ, ఆయన స్ఫూర్తితో పేదలకు సేవ చేసినట్లు తెలిపారు.

## ఘనంగా గరుడ గణేశ శోభాయాత్ర వేడుకలు



అమరాపురం మేజర్ న్యూస్: మండల కేంద్రమైన అమరాపురంలోని పోలీస్ స్టేషన్ సమీపంలో గరుడ గణేశ యూత్ ఐకాన్ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గరుడ గణేశ శోభయాత్ర కార్యక్రమాన్ని ఆదివారం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారికి అర్చకులు రంగురంగుల పూలతో అలంకరణ చేసి విశేష పూజలను నిర్వహించారు. అనంతరం శోభయాత్ర సందర్భంగా స్వామివారి ఊరేగింపు గ్రామంలోని ప్రధాన వీధుల గుండా వివిధ సాంస్కృతిక కార్యక్రమాల నడుమ జరిగింది. విచ్చేసిన భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గరుడ గణేష్ యూత్ ఐకాన్ కమిటీ అధ్యక్షుడు హరీష్, ఉపాధ్యక్షుడు ప్రశాంత్, కార్యదర్శి రవిబాబు, ప్రధాన కార్యదర్శి అనిల్ కుమార్, కోశాధికారి ఈరన్న, నెంబర్లు మధు, శివాజీ, ముత్తు, వసంత్, మను, రంగ, అనిల్ ,అశోక్ తదితరులు పాల్గొన్నారు. శుభ యాత్ర సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా స్థానిక ఎఎస్ఐ రామాంజనేయులు గట్టి బందోబస్తు నిర్వహించారు.

## ఘనంగా ఆర్టిసి ఉద్యోగి చిన్నప్ప పదవి విరమణ

**– హాజరైన ఇంచార్జ్ ఈరలక్కప్ప, రాష్ట్ర కార్యదర్శి గోవర్ధన్ రెడ్డి**



మడకశిర, మేజర్ న్యూస్: స్థానిక పట్టణంలోని ఆర్టీసీ డిపో ఆవరణం లో ఆదివారం ఆర్టిసి ఉద్యోగిగా పనిచేసిన మేలవాయి చిన్నప్ప పదవి విరమణ సన్మాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వైఎస్సార్సీపీ నియోజకవర్గ ఇంచార్జ్ ఈరలక్కప్ప హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆర్టీసీకి చిన్నప్ప చేసిన సేవలను వారు కొనియాడారు. అనంతరం చిన్నప్పను నాయకులు శాలువాల కప్పి పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు.. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి గోవర్ధన్ రెడ్డి, వైయస్సార్సీపి నాయకులు టిడి పల్లి రంగనాథ్, నరసింహమూర్తి, నాయకులు, ఆర్టీసీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## నేడు ఎమ్మెల్యే కందికుంట చేతుల మీదుగా పింఛన్ల పంపిణీ



కదిరి, మేజర్ న్యూస్ : ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్లను నేడు మున్సిపల్ పరిధిలోని 16వ వార్డు బేరిపల్లి కాలనీ నందు సోమ వారం ఉదయం ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ లబ్ధిదారులకు పింఛన్లను పంపిణీ చేయనున్నట్లు తెలుగుదేశం పార్టీ నాయకులు తెలిపారు. కార్యక్ర మానికి ఎన్డీఏ కూటమి నాయకులు, కౌన్సి లర్లు, ప్రజా ప్రతి నిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొనాలని పిలుపు నిచ్చారు.

## వినాయక విగ్రహాల నిమజ్జనంలో ఎలాంటి సంఘటనలు జరగకుండా జాగ్రత్తలు



అనంతపురం క్రైమ్ మేజర్ న్యూస్ : అనంతపురం నగరంలో ఉన్న వినాయక విగ్రహాలను ఆత్మకూరు మండలం పంపనూరు సమీపంలో ఏర్పాటు చేసిన నిమజ్జనం ప్రాంతంలో సాఫీగా గణేష్ నిమజ్జనం కార్యక్రమం నిర్వహించారు. నిమజ్జన ప్రదేశంలో వినాయక ప్రతిమలను కాలువలోకి దింపేందుకు వీలుగా క్రేన్లు, గజ ఈతగాళ్లు, బారికేడింగ్, లైటింగ్ , తదితర ఏర్పాట్లతో ఎలాంటి ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకున్న పోలీసులు, జాగ్రత్తగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతపురం–కళ్యాణదుర్గం ప్రధాన రహదారి కావడం వల్ల వాహనాల రాకపోకలకు ఆటంకం లేకుండా జాగ్రత్తలు తీసుకున్న పోలీసు సిబ్బంది, జిల్లా ఎస్పీ, ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ప్రకటనలో తెలియజేశారు.

# ఘనంగా రమానందన్ జన్మదిన వేడుకలు



**హిందూపురం మేజర్ న్యూస్:** స్థానిక పట్టణంలోని హిందూపురం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు రామాంజనేయులు ఆధ్వర్యంలో కమిటీ సభ్యులు, సీనియర్ జర్నలిస్టులు పిలుపుమేరకు సమాజ సేవకులు, రామామణి చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకుడు లేపాక్షి ఆలయ కమిటీ చైర్మన్ కరణం రమా నందన్ జన్మదిన వేడుకలు ఆదివారం జర్నలిస్టుల మధ్య ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయనకు పూలమాలతో దృశ్యాలువాలతో సన్మానం చేసి, కేక్ కట్ చేసి జర్నలిస్టులు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా అధ్యక్షులు రామాంజనేయులు మాట్లాడుతూ ప్రెస్ క్లబ్ ఆధునీకరణ లో భాగంగా దాదాపు మూడు లక్షల రూపాయలతో ప్రెస్ క్లబ్ భవనానికి రంగులు వేయించి ఈ భవనాన్ని సుందరంగా తీర్చి దిద్దిన ఘనత రమా నందన్ కే దక్కుతుందన్నారు. జర్నలిస్టుల సంక్షేమం కోసం నిస్వార్థం తో ముందుండి అన్ని విధాలుగా సహాయ సహకారాలను అందిస్తున్నందుకు ఆయనకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నానన్నారు. అనంతరం సీనియర్ పాత్రికేయులు మాట్లాడుతూ మంచి మనసున్న వ్యక్తి కరణం రమా నందన్ అంటూ ఆయన చేసిన అనేక సేవా కార్యక్రమాలను కొనియాడరు. కుల మతాలకు అతీతంగా అనేక మంది నిరుపేదలకు , నిరాశ్రయులకు ఆర్థిక సహాయం అందజేశారు. హిందూపురం నియోజకవర్గం వ్యాప్తంగా అనేక పురాతన దేవాలయాలు పునరుద్ధీకరణ, అనేక ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సౌకర్యార్థం వివిధ అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టారు. లేపాక్షి ఆలయంలో ఆయన చైర్మన్ పదవిని అలంకరించిన తరువాత శ్రీ దుర్గా వీరభద్రేశ్వర స్వామి దర్శనార్థం విచ్చేయు భక్తులకు అనేక సౌకర్యాలను ఏర్పాటు చేశారు. అదేవిధంగా చోలసముద్రంలో వెలసిన శ్రీకృష్ణదేవరాయల కాలం నాటి పురాతనమైన దేవాలయం శ్రీ చౌడేశ్వరి దేవాలయం అభివృద్ధికి చాలా కృషి చేశారన్నారు. గత మూడు సంవత్సరాలుగా ఏటా బెంగళూరు నగరంలో వెలసిన గ్రామ దేవత అన్నమ్మ దేవిని గ్రామానికి తీసుకువచ్చి వారం రోజులు ఉత్సవాలు జరిపి అమ్మవారు సాగనంపే కార్యక్రమం కూడా నిర్వహిస్తున్నారు. చోళ సముద్రం జిల్లా ఉన్నత పాఠశాలలో మూడు సంవత్సరాలుగా పదవ తరగతి ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు లాప్టాప్ లు బహుకరిస్తున్నారు. లేపాక్షి ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రతివారం తన తల్లి రమామని పేరిట గర్భవతులకు పౌష్టికాహారాన్ని అందిస్తున్నారన్నారు. ఇంతే అంతేకాకుండా రూ.2 లక్షలు వెచ్చించి విద్యార్థుల దాహార్తిని తీర్చడానికి మినరల్ ప్లాంట్ ను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అనంతరం రమా నందన్ మాట్లాడుతూ సమాజానికి అద్దం పట్టే విధంగా పనిచేస్తున్న జర్నలిస్టుల మధ్య నా జన్మదిన వేడుకలు జరుపుకోవడం నా పూర్వజన్మ సుకృతం గా భావిస్తున్నానన్నారు.నేను చేస్తున్న సేవా కార్యక్రమాలు నా ప్రమేయం ఏమీ లేదని, నేను మీలో ఒక్కడిని నేను చేసే ప్రతి కార్యక్రమానికి నా తల్లి రమామని ఆశీర్వాదాలు, దేవుని అనుగ్రహం వల్ల ఏదో నాకు తోచిన విధంగా పుట్టిన గ్రామానికి ,అదేవిధంగా ఆపదలో ఉన్న వారిని ఆదుకోవాలని, విద్యాలయాలను ,దేవాలయాలను వైద్యాలయాలను బాగు చేస్తే సమాజం ప్రజలు బాగు పడతారని మంచి సంకల్పంతో నిస్వార్థంగా ఈ కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుందన్నారు. అయితే చేసే ప్రతి కార్యక్రమాన్ని సమాజానికి తెలిసే విధంగా జర్నలిస్టులు చేస్తున్న సేవ వర్ణనాతీతమని మీకు సదా రుణపడి ఉంటానని సభాముఖంగా జర్నలిస్టులందరికీ ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాత్రికేయులు పాల్గొన్నారు.

## ఘనంగా రాధా జన్మాష్టమి వేడుకలు



అనంతపురం విద్య మేజర్ న్యూస్ : రాధా జన్మాష్టమి వేడుకలు అనంతపురంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక హెచ్ఎ ల్సీ కాలనీలోని శ్రీ కొల్హాపూరి మహాలక్ష్మి అమ్మవారు ఆలయం నుండి ఉదయం ఇస్కాన్ ఆధ్వర్యంలో నగర సంకీర్తన నిర్వహించారు. శ్రీకృష్ణుని ఉత్సవ విగ్రహాన్ని రథం పై ఆశీనులు చేసి హరే కృష్ణ హరే కృష్ణ అంటూ కృష్ణ భక్తులు భక్తిశ్రద్ధలతో సంకీర్తన ఆలపిస్తూ హెచ్ ఎల్ సి కాలనీలోని పలు వాడలు తిరిగారు. కార్యక్రమంలో ఇస్కాన్ భక్తులు, కొల్హాపూర్ మహాలక్ష్మి అమ్మవారు ఆలయం సభ్యులు విజయకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఆనందోత్సవాల నడుమ వినాయక నిమజ్జనం

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: అనంతపురం రూరల్ మండలం అక్కంపల్లి పంచాయతీ సదాశివన్ కాలనీలో వినాయక నిమజ్జనం ను ప్రజలు ఆనందోత్సవాల నడుమ ఆదివారం ఘనంగా జరుపుకున్నారు. మధ్యాహ్నం నాలుగు గంటల నుంచి వినాయక విగ్రహాన్ని ట్రాక్టర్‌లో ప్రత్యేకంగా ఏర్పాటు చేసి ఊరేగింపుగా రాచానుపల్లి చెక్ డాం కు నిమజ్జనంకు తీసుకెళ్లారు. ఈ సందర్భంగా యువత డప్పులకు అనుగుణంగా నృత్యాలు చేస్తూ... గణపతి బప్పా మోరియా అంటూ.... రంగులు చల్లుకుంటూ... సంతోషంగా నిమజ్జనం జరుపుకున్నారు. ప్రజలకు తీర్థ ప్రసాదాలను పంచిపెట్టారు. అంతకుముందు కాలనీలో వినాయక లడ్డును మనోజ్ కుమార్ అనే యువకుడు రూ.22,200 కు దక్కించుకోగా, కలశంను లోకేష్ అనే వ్యక్తి రూ.3,300కు దక్కించుకున్నాడు. కాలనీ ప్రజలు ఐక్యంగా ... వినాయక నిమజ్జనం ను జరుపుకున్నారు.



## శ్రీ ఋష్యశృంగ మహాముని కొండపై దిగ్విజయంగా పారాయణం పూర్తి



శింగనమల ,మేజర్ న్యూస్ : శింగనమల మండల కేంద్రం సమీపంలోని అతి పవిత్రమైన శ్రీ ఋష్యశృంగ మహాముని కొండపై గత ఏడు రోజుల నుండి నిర్వహిస్తున్న భాగవత రామాయణ పారాయణం దిగ్విజయంగా పూర్తయినట్లు స్వామివారి భక్త బృందం సభ్యులు తెలియజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొండపై స్వామి వారి భక్తబృందం ఆధ్వర్యంలో గత సోమవారం నుండి ఆదివారం వరకు 7 రోజుల పాటు భాగవత రామాయణ పారాయణం నిర్వహించడంతో పాటుదిగ్విజయంగా పూర్తి చేయడం అది స్వామి వారి సంకల్పమేనని తెలియజేశారు.ఆదివారం పారాయణం చివరిరోజు సందర్భంగా శ్రీ ఋష్యశృంగ మహాముని స్వామి వారికి ప్రత్యేక అభిషేకాలు,ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు తెలియజేశారు. అనంతరం ప్రక్కనే వున్న ఆ పరమేశ్వరుడికి,ఆంజనేయస్వామి మూల విరాట్ కి,అక్కమ్మ గార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు తెలియజేశారు.తదనంతరం ముగింపు సందర్భంగా స్వామి వారికి మహా మంగళహారతి ఆవ్వడం జరిగింది. కొండపైన భాగవత రామాయణ పారాయణ కర్త రేగటి కొత్తూరు నారప రెడ్డి ని స్వామివారి భక్త బృందం ఘనంగా సన్మానించడం జరిగింది. అనంతరం భక్తబృందం ఆధ్వర్యంలో పారాయణం చేసిన వారందరిని ఘనంగా సన్మానించడం జరిగింది.పారాయణంలోను స్వాముల వారి పూజలలో పాల్గొన్న భక్తాదులకు వారు ప్రత్యేక కృతజతలు తెలియజేశారు.పూజలలో పాల్గొన్న భక్తాదులకు తీర్థ ప్రసాదాలతో పాటు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.





## ఘనంగా గంధం వినాయక నిమజ్జనం

### – పలు వీధులలో బొజ్జ గణపయ్యను ఊరేగింపు..

ధర్మవరం టౌన్ మేజర్ న్యూస్: ధర్మవరం పట్టణంలోని కేశవ నగర్ నందు చేనేత ఎర్రజోడు లోకేష్, ఎర్రజోడు చంద్ర 160 కేజీల గంధం వినాయకుడిని ఏర్పాటు చేశారు. లోకేష్, చంద్ర మాట్లాడుతూ.. ప్రతి ఏడాది వినాయక చవితి సందర్భంగా గంధంతో వినాయకుడిని తయారు చేస్తామన్నారు. వినాయకుడికి పసుపు, కుంకుమ, పండ్లు, గరిక, ప్రీతికరమైన ఉండ్రాళ్లు నైవేద్యంగా సమర్పించామన్నారు. ప్రత్యేక అలంకరణతో గంధం వినాయకునికి, లక్ష్మీ, సరస్వతికి పూజలు చేశారు. ఆదివారం గంధం వినాయకుని నిమజ్జన కార్యక్రమం నిర్వహించారు. బోలో గణేష్ మహరాజ్ కి జై అంటూ వినాయకుని ట్రాక్టర్ పై ఉంచి పట్టణంలోని కేశవ నగర్, తేరు బజారు, అంజిమాన్ సర్కిల్, కళాజ్యోతి సర్కిల్, కాలేజ్ సర్కిల్, ఎన్టీఆర్ సర్కిల్, గాంధీనగర్, కదిరి గేటు, శివానగర్ వరకు గంధం వినాయకుడని ఊరేగించారు. చిన్నారులు, మహిళలు, యువకులు ఒకరికొకరు రంగులు పూసుకొని, డాన్సులు చేస్తూ నిమజ్జనం కార్యక్రమం చేపట్టారు. గంధం వినాయకుని నిమజ్జనం కొరకు రోజ్ వాటర్ ను ఉపయోగించి నిమజ్జనం చేశారు. ఈ నిమజ్జనం కార్యక్రమంలో లోకేష్, చంద్ర వారి కుటుంబ సభ్యులు, స్నేహితులు పాల్గొన్నారు.

## కూలీలతో వెళ్తున్న ఆటోను ఢీకొన్న 407 వాహనం

### – ఇద్దరు మహిళా కూలీలు మృతి



కొత్తచెరువు, మేజర్ న్యూస్ : తమ కుటుంబాలను పోషించు కునేందుకు మహిళలు కూలి పనులకు వెళ్తూ మృత్యువాత పడిన సంఘటన ఆదివారం మండలంలో చోటు చేసుకుంది వివరాలు ఇలా ఉన్నాయి.. కొత్తచెరువు మండలం మైల సముద్రం గ్రామం నుంచి కూలీలతో వెళ్తున్న ఆటోను 407 వాహనం ఢీకొనడంతో లక్ష్మీనరసమ్మ (60), లక్ష్మీదేవి (50) మృతి చెందారు.ఈ ప్రమా దంలో లక్ష్మమ్మ, గంగ మ్మ, రాజి, వెంకటనారాయ ణమ్మ, శివలక్ష్మి, రమాదేవి, చిన్న నాగమ్మ, ఆటో డ్రైవర్ గోపాల్ తీవ్రంగా గాయపడ్డారు. గాయపడిన వారిని చికిత్సల నిమిత్తం 108 ద్వారా సమీప ప్రభుత్వ ఆసుపత్రికి తరలిం చారు. ముగ్గురు కూలీల ఆరోగ్య పరిస్థితి విషమంగా ఉండడంతో మెరుగైన చికిత్స కోసం సత్య సాయి ఆసుపత్రికి, మరో కూలీని అనం తపురం ప్రభుత్వాసు పత్రికి తరలించినట్లు బంధువులు తెలిపారు. పొట్ట పోషణకై కూలి పనుల కోసం వెళ్తున్న మహి ళల ఆటోను 407 వాహనం ఢీకొనడం, ఇద్దరూ మహిళలు మృతి చెందడం, మరి కొంతమంది మహిళలు తీవ్రంగా గాయపడటంతో గ్రామంలో తీవ్ర విషాదం నెలకొంది. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## ఆర్టీసీ డిపోలో ఉన్న వినాయక విగ్రహాన్ని తొలగిస్తే సహించం

### – హెచ్చరించిన విశ్వహిందూ పరిషత్ కమిటీ

రాయదుర్గం, మేజర్ న్యూస్: రాయదుర్గం ఆర్టీసీ డిపోలో కొన్నేళ్ల క్రితం చిన్నపాటి మండపం లో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహాన్ని కొంతమంది తొలగించాలని చూస్తున్నట్లు మాదృష్టికి వచ్చింది. ఆ విగ్రహాన్ని తొలగించే యత్నం చేస్తే ఎట్టిపరిస్థితుల్లోని సహించబోమని విశ్వహిందూ పరిషత్ జిల్లా ఉపాధ్యక్షులు దేవరెడ్డిపల్లి రాజేష్, రాయదుర్గం శాఖ అధ్యక్షులు మద్దిలేటి సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి మాదుగుండె మల్లికార్జున లు హెచ్చరించారు. ఈ మేరకు వారు ఆదివారం మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. హిందువుల నమ్మకాలు, సంస్కృతి సాంప్రదాయాలు, మనోభావాలను దెబ్బతీసే యత్నం చేస్తే యావత్ హిందూ సమాజం తిరగబడుతుందన్నారు. తదుపరి జరిగే పరిణామాలకు వారే బాధ్యత వహించాల్సి వస్తుందని తెలిపారు. విగ్రహం తొలగించకుండా వినాయక మండపానికి తగిన భద్రత కల్పించాల్సిన బాధ్యత ఆర్టీసీ డిపో మేనేజర్, రీజనల్ మేనేజర్ తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.




# ఘనంగా గణపతి నిమజ్జనం

### – మంత్రి సత్య కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో అన్ని ఏర్పాట్లు

**శ్రీసత్యసాయి జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్:** ధర్మవరం పట్టణంలో ఆదివారం జరిగిన గణపతి నిమజ్జన కార్యక్రమం భక్తి శ్రద్ధల మధ్య, ప్రశాంతంగా ముగిసింది. వేలాది మంది హైందవ భక్తులు తమ గణేశ విగ్రహాలను ఊరేగింపుగా తీసుకువెళ్లి, నిమజ్జనం చేసి ఉత్సాహంగా పాల్గొన్నారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఉండేందుకు రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రివర్యులు సత్య కుమార్ యాదవ్ ఆదేశాల మేరకు పట్టణంలో అద్భుతమైన ఏర్పాట్లు చేపట్టబడ్డాయి. నిమజ్జనం సౌకర్యార్థం రెండు భారీ క్రేన్లు ఏర్పాటు చేయడమే కాకుండా, పట్టణంలోని ప్రధాన కూడళ్ళు, వీధులు, చెరువు పరిసర ప్రాంతాల్లో ప్రత్యేక పోలీసు బందోబస్తు కల్పించబడింది. ట్రాఫిక్ అంతరాయం లేకుండా నిమజ్జనం సజావుగా సాగేందుకు ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేసి అమలు చేశారు. పోలీసు శాఖ, మున్సిపల్ శాఖ, వైద్య శాఖ, విద్యుత్ శాఖ తదితర సంబంధిత అన్ని శాఖలతో సమన్వయం సాధించి, నిమజ్జనం సందర్భంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా మంత్రివర్యులు జాగ్రత్తలు తీసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి నియోజకవర్గ ఇంచార్జ్ హరీష్ బాబు మాట్లాడుతూ.. గత ఐదు సంవత్సరాలుగా ధర్మవరం చెరువులో గణేష్ నిమజ్జనాలు నిలిపివేయబడ్డాయి. అయితే, గత సంవత్సరం సత్య కుమార్ యాదవ్ ధర్మవరం శాసనసభ్యులుగా గెలిచిన తరువాత ఆయన ఆదేశాల మేరకు ధర్మవరం చెరువులో గణేష్ నిమజ్జనాలు



పునరుద్ధరించబడ్డాయి. హిందూ సమాజంలోని ప్రతి ఒక్కరు తమ సనాతన ధర్మాన్ని ఆచరిస్తూ సంతోషంగా, ఆనందంగా గణేష్ ఉత్సవాలను నిర్వహించుకునేలా ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతోంది అని పేర్కొన్నారు. నిమజ్జన కార్యక్రమం సజావుగా, శాంతియుతంగా సాగేందుకు హరీష్ బాబు స్వయంగా ఊరేగింపుల దగ్గర నుండి చెరువు వద్ద నిమజ్జనం జరుగుతున్న వరకూ నిరంతరం పర్యవేక్షించారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బంది తలెత్తకుండా అన్ని శాఖల అధికారులతో సమన్వయం చేసి సమస్యలు తక్షణమే పరిష్కరించారు.

## ఘనంగా వర్తక గణనాథుని నిమజ్జన వేడుకలు

మడకశిర, మేజర్ న్యూస్: స్థానిక పట్టణంలోని ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వర్తక – గణపతి నిమజ్జనం వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఐదు రోజులపాటు పూజలందుకున్న వర్తక వినాయకుడికి వ్యాపారస్తులు, పెద్దలు, యువత, మహిళలు అందరూ కలిసి కేరింతలతో గణపతి బప్పా మోరియా అంటూ గణేష్ నిమజ్జన యాత్రను ను నిర్వహించారు.. సాంప్రదాయబద్ధంగా అలంకరించిన టాక్టర్ లో గణేష్ నిమజ్జనం శోభయాత్ర కన్యకా పరమేశ్వరి ఆలయం నుండి అంబేద్కర్ సర్కిల్ వరకు గణనాథుడిని ఊరేగింపుగా ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం నాయకులు గోపాల్ కృష్ణ, బైసాని కీర్తి, బైసాని కళ్యాణ్ కృష్ణ,గోల్డ్ షాప్ అనంత్, హరినాథ్ గుప్తా, అనంత్, తిరుమల టెక్స్టైల్స్ వెంకట్ రాజు, ప్రేమ్ నాథ్ గుప్తా, సత్య బాలాజీ, సీఏ,నటరాజ్, శివరాంబాబు, పని, శ్రీకాంత్,చిన్ని, సిద్ధగిరి



సతీష్, గోపీనాథ్, గుండార్ల అరుణ్, గుండుమల రాజేష్, యువత, మహిళలు,ఆర్యవైశ్య సంఘం పెద్దలు,తదితరులు పాల్గొన్నారు.

## డ్యూటీ డాక్టరు, సిబ్బందిపై దురుసుగా ప్రవర్తించిన వారిపై కేసు నమోదు

కొత్తచెరువు, మేజర్ న్యూస్: మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో డ్యూటీ డాక్టర్, సిబ్బందిపై దురుసుగా ప్రవర్తించిన వార్త కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. ఈ సందర్భంగా పోలీ సులు కేసు వివరాలు మేరకు.. ఆదివారం ఉదయం సుమారు 8 గంటల సమయంలో మైలసముద్రం వద్ద జరిగిన రోడ్డు ప్రమా దంలో గాయపడిన వారిని అంబులెన్స్ లో కొత్తచెరువు గవర్న మెంట్ ఆసుపత్రి కి చికిత్స నిమిత్తం తీసు కుని రాగా, అక్కడ డ్యూటీలో ఉన్న డాక్టరు, సిబ్బంది గాయపడిన వారిపట్ల నిర్లక్ష్యం వహించారని మృతి చెందిన మల్లెల లక్ష్మీదేవి కి సంబం ధించిన బంధువులు, కొంతమంది కలిసి అక్కడ డ్యూటీలో ఉన్న డాక్టరు, సిబ్బంది పైన దురుసుగా ప్రవర్తించారని వారి విధులకు ఆటంక పరిచారని రాబడిన ఆసుపత్రి వాచ్ మెన్ బత్తెల గోవింద్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు కొత్తచెరువు పోలీస్ స్టేషన్ సిఐ జి. మారుతి శంకర్ తెలిపారు.



## ద్విచక్ర వాహనదారుడిని ఢీకొట్టిన కారు..

### – తీవ్ర గాయాలు పరిస్థితి విషమం

మడకశిర రూరల్ న్యూస్:సత్యసాయి జిల్లా మడకశిర మండల పరిధిలో గల గుండుమల గ్రామం వద్ద కారు ఢీకొని ద్విచక్ర వాహనదారుడికి రోడ్డు ప్రమాదం జరిగిన ఘటన ఆదివారం చోటుచేసుకుంది.స్థానికుల వివరాల మేరకు..గుండుమల పంచాయతీ కె,ఎస్,తాండకు చెందిన బాలాజీ నాయక్,తన వ్యక్తిగత పని నిమిత్తం గుండుమల గ్రామానికి ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా ఎస్ఎస్,గుండ్లు గ్రామం వైపు నుండి అతివేగంతో వచ్చిన కారు ద్విచక్ర వాహనాన్ని ఢీకొనడంతో బాలాజీ నాయక్, తీవ్ర గాయాలతో పాటు కాళ్లు పూర్తిగా దెబ్బతినడంతో అక్కడి స్థానికులు హుటాహుటీనా మడకశిర ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అనంతరం మెరుగైన చికిత్స కోసం హిందూపురం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ ప్రమాదంలో గాయపడిన బాలాజీ నాయక్,కు మూడు నెలల క్రితం వివాహం జరిగి సంతోషంగా జీవితం గడుపుతున్న తనకి ఇంతలోనే ప్రమాదం జరిగిందని బాలాజీ నాయక్, కుటుంబ సభ్యులు బాధపడ్డారు. కుటుంబానికి చేదోడు వాదోడుగా ఉన్న వ్యక్తి కూడా ప్రమాదానికి గురవడంతో మాకు దిక్కెవరు. అంటూ కన్నీరు పెట్టుకుంటూ ప్రభుత్వం తమను తమ కుటుంబాన్ని ఆదుకోవాలని వేడుకున్నారు.



## వినాయక చవితి సందర్భంగా ముగ్గుల పోటీ



మడకశిర, మేజర్ న్యూస్ : స్థానిక పట్టణంలోని తెరువీధి వినాయక మండపం వద్ద ఆదివారం ముగ్గుల పోటీ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. వినాయక చవితి పండుగ సందర్భంగా మహిళలకు జ్ఞాన వృక్ష చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు వర ప్రసాద్ సతీమణి మమత ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలలో గెలుపొందిన మహిళలకు వారు బహుమతులు అందజేశారు. ఈ పోటీలలో ప్రథమ స్థానంలో నిలిచిన సౌభాగ్య, రెండవ స్థానంలో ఝాన్సీ, మూడవ స్థానంలో లక్ష్మమ్మ కు వారు బహుమతులను అందజేసి ఈ పోటీలలో పాల్గొన్న మహిళలకు కూడా బహుమతులను అందజేశారు. అనంతరం తేరు వీధిలో ఏర్పాటుచేసిన వినాయకుడికి అర్చకులతో ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. అనంతరం స్థానికులు శాలువా కప్పి పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు.

## ఘనంగా అంతర్జాతీయ యువజన దినోత్సవం..



చెన్నేకొత్తపల్లి :(మేజర్ న్యూస్) మండల కేంద్రంలోఉత్సాహంగా ఉల్లాసంగా టింబక్టు కలెక్టివ్ చిగురు ఆధ్వర్యంలో అంతర్జాతీయ యువజన దినోత్సవాన్ని పురస్కరించుకొని యువతకు ఆటలు పండుగ నిర్వహించడం జరిగింది. ఆటల పోటీలు ఆదివారం స్థానిక సి వై ఆర్ సి ప్రాంగణంలో రామగిరి చెన్నై కొత్తపల్లి మండలాల్లోని యువత సంఘాల సభ్యులకు ఆటల పోటీలో స్నేహపూర్వకమైన ఆటలు పోటీలు నిర్వహించడం జరిగింది. ఇందులో టింబక్టు కలెక్టివ్ సంస్థ వ్యవస్థాపకురాలు మేరీ వట్టమట్టం పాల్గొని ఇప్పుడున్న పరిస్థితుల్లో యువతకు ఏం కావాలి ఏం అవసరాలు ఉన్నాయి మాట్లాడుకుని యువతతో కలిసి అర్థవంతమైన పనిని కార్యక్రమాలను రూపొందించుకొని టింబక్టు సంస్థతో కలిసి ముందుకు వెళ్లాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మీరంతా పాల్గొని మంచి నైపుణ్యాలను నాయకత్వ లక్షణాలను పెంపొందించుకొని మంచి మార్గం ఎంచుకోవాలని చిగురు మేనేజర్ విబా తెలిపారు. ఈ కార్యక్రమంలో వాలీబాల్ లాంగ్ జంప్ షార్ట్ పుట్ టగ్ ఆఫర్ వార్ ఆటలను ఆడించారు ప్రతిభ కనబరిచిన వారికి బహుమతులను అందించారు. ఈ కార్యక్రమంలో కోఆర్డినేటర్ రామన్న, పూర్ణిమ, మోహన్, యామిని,అబ్దుల్లా, అడవి రాముడు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఇందులో యువత సభ్యులు పాల్గొన్నారు.

## ఘనంగా గణనాథుని నిమజ్జనం



అమరాపురం మేజర్ న్యూస్ : మండల పరిధిలోని పి శివరాం గ్రామం నందు శ్రీ వినాయక రైతు సేవా సమితి కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా గణనాథుని నిమజ్జనా కార్యక్రమం నిర్వహించారు. స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి హాజరైన భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేశారు. అనంతరం పురవీధుల గుండా స్వామి వారిని డీజే డప్పు వాయిద్యాలతో పెద్ద ఎత్తున యువకులు మహిళలు గ్రామ ప్రజలు నృత్యాలు చేసుకుంటూ ఊరేగింపు కార్యక్రమం నిర్వహించారు. అనంతరం హాజరైన భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో పి శివరం గ్రామస్తులు పాల్గొన్నారు.

## ప్రధాని నరేంద్ర మోడీ మన్‌కి బాత్ ప్రోగ్రాంను వీక్షించిన బిజెపి నాయకులు

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : దేశ ప్రధాని నరేంద్ర మోడీ మన్ కి బాత్ ప్రోగ్రామ్ టీవీ ద్వారా నగరంలోని నాలుగవ డివిజన్ రెవెన్యూ కాలనీలో ని బూత్ నెంబరు.4 లోనీ బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు బోనాల మారుతి గోవింద ప్రసాద్ స్వగృహంలో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు కొనకొండ్ల రాజేష్ , రాష్ట్ర కార్యదర్శి సంధి రెడ్డి శ్రీనివాస్ , స్టేట్ ఆల్ సెల్స్ కన్వీనర్ కనంపల్లి చిరంజీవి రెడ్డి, నేషనల్ కౌన్సిల్ మెంబర్ ఓలేటి రత్నమయ్య, రాణి నగరం మండలం అధ్యక్షులు సాకే చిరంజీవి, జిల్లా బిజెపి ఉపాధ్యక్షుడు నాగరాజు , ద్వారకా నగర్ మండలం అధ్యక్షులు పవన్ దర్శన్ , ప్రధాన కార్యదర్శి ఆనంద్ , మైనారిటీ నాయకుడు మొహమ్మద్ రఫీ, నాయకులు కార్యకర్తలు , ప్రజలు గృహిణులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



# ఘనంగా వినాయక నిమజ్జన వేడుకలు

### – భక్తుల కోలాహలం మధ్య సాగిన వినాయక శోభాయాత్ర ర్యాలీ

**లేపాక్షి, మేజర్ న్యూస్:** వినాయక చవితి పర్వదినం సంద ర్భంగా మండ లంలో భారీగా వినాయక విగ్రహ ప్రతిమలను కొలువు చేర్చి ఐదు రోజులపాటు ప్రజలు పూజలు నిర్వహిం చారు. ఆదివారం ఐదవ రోజు కావడంతో వినాయక నిమజ్జనం వేడుకలను భక్తులు పెద్ద ఎత్తున ఘనంగా నిర్వహించడం జరిగింది. వినాయక విగ్రహ ప్రతిమలను ట్రాక్టర్‌పై ఉంచి, డప్పు వాయిద్యాలతో శోభాయాత్ర ర్యాలీని నిర్వహించారు. చిన్న పెద్ద అన్న తేడా లేకుండా ప్రతి ఒక్కరు శోభాయాత్రలో పాల్గొనడం జరిగింది. మధ్యాహ్నం నుంచి సాయంత్రం వరకు భక్తులతో మండల కేంద్రం కిటకిటలా డింది. జై జై గణేశా.. గణపతి బప్పా మోరియా.. అంటూ భక్తులు దేవుని కీర్తిస్తూ ర్యాలీని కొనసాగించారు. అనంతరం గ్రామ చెరువులో వినాయక విగ్రహ ప్రతిమలను నిమజ్జనం చేయడం జరిగింది. వినాయక



నిమజ్జనం సంద ర్భంగా ఎస్సై నరేంద్ర ఆధ్వర్యంలో పోలీసులు గట్టి బందోబస్తు చర్యలు చేపట్టారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ర్యాలీ ప్రశాంతంగా కొన సాగింది.

# సమాజ సేవలో రూరల్ డెవలప్మెంట్ ఫ్రెండ్స్ ట్రస్ట్

### – ట్రస్ట్ ఆధ్వర్యంలో బాధిత కుటుంబానికి నిత్యావసర సరుకులు పంపిణీ

తలుపుల, మేజర్ న్యూస్ : మండల కేంద్రంలోని కుమ్మరపేటకు చెందిన రఫీ ఆటో డ్రైవర్ గా తన కుటుంబాన్ని పోషించుకునేవాడు. పేద కుటుంబమైన రఫీ అకస్మాత్తుగా మృతి చెందారు. బాధిత కుటుంబానికి రూరల్ డెవలప్మెంట్ ట్రస్ట్ ఉచితంగా బియ్యం, నిత్యావసర సరుకులను ఆదివారం అందజేశా రు. పేద కుటుంబంలో పుట్టి ఎన్నో కష్టాలు అను భవిస్తూ సమాజంలో అందరికీ చక్కటి చిరు నవ్వుతో పలకరించే వ్యక్తి రఫీ అని కొని యాడారు. అకస్మా త్తుగా ఆయన మరణిం చడంతో అతని కుటుంబానికి తీరని లోటు ఏర్ప డిందన్నారు. విషయం తెలుసుకున్న ఫ్రెండ్స్ ట్రస్ట్ సభ్యుడు మన్సూర్, దళిత హక్కుల పోరాట సమి తి జిల్లా అధ్యక్షుడు అంజన్ బాబు కలిసి వారి కుటుంబానికి 50 కేజీలు బియ్యం, కుటుంబానికి అవ సరమయ్యే నిత్య వసర సరుకులను అందించారు. ఈ సందర్భంగా ట్రస్టు సభ్యుడు మన్సూర్ మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల కోసం తాము ఏర్పాటుచేసిన ఫ్రెండ్స్ ట్రస్ట్ ఎప్పుడు అందుబాటులో ఉంటుందన్నారు. పేద వారికోసం అందు బాటులో ఉండి వారికి తోడుగా పనిచేస్తుం దన్నారు. ఈ కార్య క్రమంలో ఎద్దుల రాముడు, షాజహాన్, షామీర్ ఇతరులు పాల్గొన్నారు.



## విధులకు ఆటంకం కలిగించిన వారిపై కేసు నమోదు

లేపాక్షి ,మేజర్ న్యూస్ : ప్రభుత్వ ఉద్యోగ్యులను విధులు నిర్వహించకుండా అడ్డుపడిన వారిపై కేసు నమోదు చేసినట్లు లేపాక్షి పోలీసులు తెలిపారు. ఈనెల 30న సాయంత్రం మండలంలోని బిశల మానేంపల్లి గ్రామంలో ని ఈశ్వర ఆలయం సమీపంలో రాత్రి 8 గంటల 30 నిమిషాలకు స్టేషన్లో రిపోర్ట్ చేయబడినట్లు పేర్కొన్నారు. ఏవన్ గా విశ్వనాథ్ ఎటుగా ఈశ్వరప్ప, శేఖర్, సంజీవ విధులకు ఆటంకం కలిగించారని, బందోబస్తు డ్యూటీలో ఉన్న పోలీసులు నారాయణ జనార్ధన్ లను పక్కకు వెళ్ళమని కోరగా నిందితులందరూ దూకుడుగా ప్రవర్తించి భగవాదానికి దిగినట్లు తమ విధులను అడ్డుకున్నారని, ప్రత్యక్ష సాక్షి నారాయణ నివేదిక ఆధారంగా కేసు నమోదు చేసినట్లు పోలీసులు పేర్కొన్నారు.

## నేడు ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి చేతుల మీదుగా ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ



కొత్తచెరువు, మేజర్ న్యూస్: మండలంలో ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి చేతుల మీదుగా ఎన్టీ ఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ చేయను న్నారు. కొత్తచెరువు మండలం కొడవగానిపల్లి లో ఉదయం 7.30 గంటలకు మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి తో కలసి పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూ ర రెడ్డి లు లబ్ధిదా రులకు ఎన్టీఆర్ భరో సా పింఛన్లు పంపిణీ చేయడం జరుగుతుం దని టిడిపి నాయ కులు తెలిపారు. ఉదయం 7 .30 గంటలకు కొడవగానిపల్లి, 8 గంటలకు ఇండ్ల వెంకటంపల్లి, 9 గంటలకు తలమర్ల , 9.30 గంటలకు బంగారుచెన్నైపల్లి లో ఈ పింఛన్ల పంపిణీ కార్య క్రమం ఉంటుందని పేర్కొన్నారు. కార్యక్ర మానికి కూటమి ప్రజా ప్రతినిధులు పాల్గొని విజయవంతం చేయాలని టిడిపి నాయకులు తెలిపారు.

# సడ్లపల్లిలో ప్రశాంతంగా వినాయక నిమజ్జనం

హిందూపురం మేజర్ న్యూస్: వినాయక చవితి పండుగను పురస్కరించుకొని ఐదు రోజులపాటు ప్రతిష్టించిన బొజ్జ గణపయ్యలను ఆదివారం మునిసిపల్ పరిధిలోని సడ్లపల్లి లో ఘనంగా నిమజ్జనం చేశారు. ఐదు రోజులుగా ప్రత్యేక పూజలతో భక్తులు తమ విగ్రహాలను అలంకరించి భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించారు. సడ్లపల్లి, ఎన్.టి.ఆర్ కాలనీ,బీసీ కాలనీ, ఇండస్ట్రియల్ ఎస్టేట్ సహా ప్రాంతాల్లో గణనాధులను ప్రత్యేక వాహనాల్లో తీసుకెళ్లి ఊరేగింపుగా నిమజ్జనం చేశారు. రంగురంగుల అలంకరణలతో తీర్చిదిద్దిన ట్రాక్టర్లు, లారీలు, ఆటోలు వీధుల గుండా ఊరేగింపున్నపుడు ఉత్సాహ వాతావరణం నెలకొంది. యువత డీజే బీట్‌లకు తాళం వేసి నృత్యాలు చేయగా, మహిళలు, చిన్నారులు గణపతి బప్పా మోరియా నినాదాలతో ఉత్సాహపరిచారు. నిమజ్జనానికి వెళ్లే మార్గాల్లో భక్తులు రంగులు చల్లుకుంటూ ఉత్సాహాన్ని పంచుకున్నారు. గణనాధుడి



విగ్రహాలను గ్రామాల గుండా ఊరేగింపుగా తీసుకువెళ్తూ భక్తులు ప్రసాదాలను పంచిపెట్టారు. ముఖ్యంగా యువత గుంపులు డీజే స్టెప్పులు వేస్తూ గణనాధుని వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా జై గణేశా బై బై గణేశా నినాదాలతో గ్రామం మార్మోగింది. ఈ నిమజ్జన కార్యక్రమంలో భారీ ఎత్తున గ్రామస్తులు పాల్గొన్నారు. ఎక్కడా అవాంఛనీయ ఘటనలు జరగకుండా టూ టౌన్ సీఐ ఆధ్వర్యంలో గట్టి బందోబస్తూ నిర్వహించారు.

## ప్రశాంతి నిలయంలో అలరించిన

# విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు





పుట్టపర్తి. మేజర్ న్యూస్: ఆధ్యాత్మిక కేంద్రమైన పుట్టపర్తి ప్రశాంతి నిలయంలో వివిధ రాష్ట్రాలకు చెందిన విద్యార్థులు నిర్వహించిన పలు సాంస్కృతిక ప్రదర్శనలు భక్తులను ఎంతగానో అలరించాయి. వినాయక పండుగ సందర్భంగా ఆదివారం ఉదయం ప్రశాంతి నిలయంలోని సాయి కుల్వంత్ సభ మందిరంలో శ్రీ సత్యసాయి పాఠశాలలు, కళాశాలలు చెందిన విద్యార్థులతో పాటు ఇతర రాష్ట్రాలకు చెందిన విద్యార్థులు పలు సాంస్కృతిక ప్రదర్శనలు చేపట్టారు. ఆదివారం ఉదయం 8 గంటలకు విజయ పూర్ కు చెందిన విద్యార్థులు సంగీత కచేరి నిర్వహించారు. అనంతరం మాచర్ల కు చెందిన శ్రీ సత్య సాయి సేవా సంస్థల విద్యార్థులు జలదార నాటికను ప్రదర్శించారు. అనంతరం పశ్చిమబెంగాల్ రాష్ట్రంలోని డార్జిలింగ్ ప్రాంతానికి చెందిన విద్యార్థులు సాంస్కృతిక ప్రదర్శనలు నిర్వహించారు. తిరిగి సాయంత్రం చెన్నైకి చెందిన విద్యార్థులు హృదయేశ్వర -సాయిశ్వర అనే గీతాలను ఆలపిస్తూ సంస్కృతిక ప్రదర్శనలు నిర్వహించారు. న్యూఢిల్లీకి చెందిన విద్యార్థులు సాయంత్రం శ్రీ సత్య సాయి కథ అనే నాటికను ప్రదర్శించారు. పలు రాష్ట్రాలకు చెందిన విద్యార్థులు నిర్వహించిన సంస్కృతిక ప్రదర్శనలతో పాటు నాటికలను తిలకించడానికి భక్తులు పెద్ద సంఖ్యలో తరలిరావడంతో ప్రశాంతి నిలయం భక్తులతో కిటకిటలాడింది. అనంతరం విద్యార్థులు శ్రీ సత్యసాయిబాబా మహాసమాధిని దర్శించుకోగా, సాంస్కృతిక ప్రదర్శనలు, నాటికలు నిర్వహించిన విద్యార్థులకు సత్యసాయి ట్రస్ట్ సభ్యులు బహుమతులు ప్రధానం చేశారు.

## స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ డైరెక్టర్‌గా భవాని రవికుమార్



**అనంతపురం మేజర్ న్యూస్ ప్రతినిధి** : కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు స్వచ్ఛతకు పరిశుభ్రతకు ఎంతో ప్రాధాన్యత ఇస్తున్న విషయం తెలిసిందే. ఇదే నేపథ్యంలో మిగిలిన రాష్ట్రాలకు భిన్నంగా 2015లో ఆంధ్రప్రదేశ్ స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ గా నామకరణం చేస్తూ ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసింది. అర్బన్ ప్రాంతాలతో పాటు రూరల్ ప్రాంతాల్లో కూడా స్వచ్ఛ ఆంధ్ర మిషన్‌కు ప్రత్యేక కార్యాచరణ రూపొందించింది. రాష్ట్ర ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఈ కార్యక్రమంపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నారు. ఈ నేపథ్యంలోనే స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ డైరెక్టర్ గా అనంతపురం కు చెందిన జనసేన రాష్ట్ర కార్యనిర్వాహణ ప్రధాన కార్యదర్శి భవాని రవికుమార్ ను నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు ఇచ్చింది. ఈ సందర్భంగా భవాని రవికుమార్ మాట్లాడుతూ.. తనపై ఎంతో ప్రగాఢ నమ్మకంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నాదెండ్ల మనోహర్ ఈ బాధ్యతలు అప్పగించి నందుకు వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా సమర్థవంతంగా నిర్వర్తిస్తానని పేర్కొన్నారు. ప్రత్యేక కార్యాచరణతో స్వచ్ఛ ఆంధ్ర మిషన్ లో వినూత్న కార్యక్రమాల రూపకల్పన ద్వారా మరింత మెరుగైన ఫలితాలు సాధించేందుకు అందరి సహకారంతో ముందడుగు వేస్తానని భవాని రవికుమార్ అన్నారు.

## గణేష్ నిమజ్జన ప్రాంతాలను

# పరిశీలించిన జిల్లా ఎస్పీ



అనంతపురం క్రైమ్ మేజర్ న్యూస్ : అనంతపురం నగర శివారులోని రూరల్ ప్రాంతంలో గణేష్ నిమజ్జనం చేయు ప్రాంతం లో జిల్లా ఎస్పీ జగదీష్ పర్యవేక్షిం చారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జాగ్రత్తగా చర్యలు తీసుకోవాలని నిమజ్జన కార్యక్రమాన్ని సజావుగా జరపాలని జిల్లా ఎస్పీ తెలియజేశారు. రూరల్ సీఐ శేఖర్ వారి సిబ్బంది దగ్గరుండి గణేష్ నిమజ్జనాలను అహర్నిశలు శ్రమిస్తూ గత మూడు రోజులుగా నిమజ్జనం కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ఈరోజు ఆఖరి రోజు కావడంతో నిమజ్జనం కార్యక్రమాన్ని ఎటువంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఎస్పీ జగదీష్ ప్రకటనలో తెలియజేశారు.

## జర్నలిస్టుకు ఆర్థిక సహాయం చేసిన లేపాక్షి ఆలయ కమిటీ చైర్మన్



హిందూపురం మేజర్ న్యూస్ : స్థానిక పట్టణంలో అనేక సంవత్సరాలుగా వివిధ పత్రిక సంస్థల్లో పనిచేస్తూ ఇటీవల అనారోగ్యానికి గురైన జర్నలిస్టు రాజగోపాల్ ఆర్థికంగా అనేక బాధలు కోరుకుంటున్నారు.హిందూపురం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు (హెచ్ఎంటీవీ) సి.రామాంజనేయులు, ఏపీయూడబ్ల్యూజే నియోజకవర్గ అధ్యక్షులు (నేటి దినపత్రిక సూర్య ఇంచార్జ్) ఎన్.జి.నాగేంద్ర ఈ విషయాన్ని సమాజ సేవకులు, రమణి చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకుడు, లేపాక్షి ఆలయ కమిటీ చైర్మన్,చోళ సముద్రం కరణం రమా నందన్ దృష్టికి తీసుకు వెళ్లడం జరిగింది. రమా నందన్ వెంటనే స్పందించి రాజగోపాల్ ఆరోగ్యం మెరుగు పరుచు కోవడం కోసం ఆదివారం వారి సతీమణి కి రూ.10,000 ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జర్నలిస్టు లో నిత్యం ప్రజా సమస్యల పైన పోరాటం చేస్తూ అక్షర రూపంలో సమాజంలో జరుగుతున్న ప్రతి విషయాన్ని ప్రజలకు అందజేసే గొప్ప కార్యాన్ని నిర్వర్తిస్తున్నారని వారి ఆరోగ్యాలను సహితం లెక్కచేయకుండా సమాజానికే అంకితమైన జర్నలిస్టులకు నా వంతు సహాయం ఎల్లవేళలా ఉంటుందని తెలిపారు. ఈ సందర్భంగా రమా నందన్ కు జర్నలిస్టు రాజగోపాల్ కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు.

## కాచికుంటలో తిప్పేరుద్ర స్వామికి విశేష పూజలు

అమరాపురం మేజర్ న్యూస్ :మండల పరిధిలోని కాచికుంట గ్రామం నందు శ్రీ తిప్పేరుద్ర స్వామి దేవాలయం నందు మూల విగ్రహానికి అభిషేకం అర్చనలతో పాటు విశేష పూజ కార్యక్రమాన్ని గ్రామ ప్రజలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారి మూల విగ్రహానికి రంగురంగుల పూలతో అలంకరణ చేసి ప్రత్యేక పూజలను ఆలయ అర్చకులు నిర్వహించారు. ఈ సందర్భంగా విచ్చేసిన భక్తులకు దాసోహ కార్యక్రమాన్ని మాజీ డీలర్ హనుమంతరాయప్ప కుటుంబ సభ్యులు లక్ష్మక్క తదితరులతోపాటు గంగన్న బుడ్డ హనుమజ్జ కుటుంబ సభ్యులచే నిర్వహించారు.

జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పు డైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్: 63011 07116

విలేకరులు కావలెను
నేటి దినపత్రిక సూర్యలో కింది మండలాల్లో
పనిచేయుటకు ఉత్సాహవంతులైన,
యువకులు విలేకరులుగా కావలెను.
ఎన్‌పీ కుంట

## అప్పీల్ చేసినవారికి యథాతతంగా పెన్షన్ల పంపిణీ..



పుట్టపర్తి. మేజర్ న్యూస్: వివిధ కారణాలవల్ల అర్హత కోల్పోయి, నోటీసులు అందుకొని అప్పిల్ చేసిన వారందరికీ నేటి నుంచి యథాతతంగా పెన్షన్ల పంపిణీ జరుగుతుందని శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ టిఎస్ చేతన్ పేర్కొన్నారు. జిల్లాలో ఆగస్టు నెలలకు సంబంధించి 2,64,384 మంది లబ్ధిదారులకు 115.68 కోట్ల రూపాయల పెన్షన్లు మొత్తం నేటి నుంచి పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. వివిధ కారణాలవల్ల అర్హత కోల్పోయిన 7163 మందికి నోటీసులు ఇవ్వడం జరిగిందని, ఈ అనరులైన వారందరికీ ప్రభుత్వం ఎంపీడీవో మరియు మున్సిపల్ కమిషనర్ లాగిన్ ద్వారా ఆగస్టు 31 వరకు అప్పీల్ చేసుకునే అవకాశం కల్పించడం జరిగిందన్నారు. ఆప్పిల్ చేసిన వారందరికీ సెప్టెంబర్ ఒకటి మరియు రెండో తేదీలలో యథాతథంగా పెన్షన్లు పంపిణీ చేయబడతాయన్నారు. ఆప్పిల్ చేసుకున్నవారు సెప్టెంబర్ లో నిర్వహించబడేరి అసెస్మెంట్ క్యాంపులకు హాజరు కావాల్సి ఉందన్నారు. సమీప జిల్లా ఆసుపత్రి, ఏరియా ఆసుపత్రిలో వైద్యులచే పున: పరిశీలన చేయించుకోవాలన్నారు. అందులో 40% లేదా అంతకంటే ఎక్కువ వికలాంగత ధ్రువీకరించబడినవారు వికలాంగుల పెన్షన్ పొందడానికి అర్హులవుతారని కలెక్టర్ తెలిపారు. మండల, మున్సిపల్ ప్రత్యేక అధికారులు పింఛన్ పంపిణీ కార్యక్రమాన్ని సమగ్రంగా పర్యవేక్షించి, ప్రతి అర్హుడికి పింఛన్ అందేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.



## శ్రీ కృష్ణ దేవరాయ ఉద్యాన కళాశాలలో పల్లె ఉమ వర్ధంతి



అనంతపురం విద్య మేజర్ న్యూస్ : అనంతపురం శ్రీ కృష్ణ దేవరాయ ఉద్యాన కళాశాలలో పల్లె ఉమ 7వ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం లో కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్. ఎన్. నారాయణ రెడ్డిలు పల్లె ఉమా చిత్రపటానికి పూల దండ వేసి నివాళులు ఆర్పించారు. ఈ కార్యక్రమం లో బోధన, బోధనేతర సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. కళాశాల అసోసియేట్ డీన్ మాట్లాడుతూ.. పల్లె ఉమ శ్రీ బాలాజీ విద్యాసంస్థల అభ్యునతికై అహర్నిశలు శ్రమించి లక్షలాది మంది విద్యార్థుల పాలిట అమృతమూర్తి గా అందరికి మార్గదర్శకులుగా వుండి విద్యార్థులకు వెన్ను తట్టి ప్రోత్సహించే వారన్నారు. అంతే గాక ఎంతోమంది పేద విద్యార్థులకు విద్యా దాత అని కళాశాల అసోసియేట్ డీన్ విద్యార్థిని విద్యార్థులతో పాటుగా బోధన, బోధనేతర సిబ్బంది కూడా తెలియజేశారు. ఈ కార్యక్రమం అనంతరం అనంతపురం పట్టణం చిన్మయ నగర్ ఒకటవ క్రాస్ లో వున్న శ్రీ గురు రాఘవేంద్ర వృద్ధాశ్రమం వెళ్లి అక్కడ వున్న వృద్దులకు బ్రెడ్, పండ్లుతో పాటుగా నిత్యావసర సరుకులు(కందిపప్పు, మిర్చి , పసుపు, ఆయిల్ పాకెట్స్, సబ్బులు, డీటేర్జెంట్స్, క్లీనింగ్ ఏజెంట్స్, స్క్రాబ్బర్స్ ) అందజేశారు. కార్యక్రమం లో కళాశాల బోధన, బోధనేతర సిబ్బంది తో పాటు విద్యార్థులు పాల్గొని వృద్దులకు పంపిణి చేశారు.

## బ్రహ్మకుమారీస్ రాజయోగ సెంటర్‌లో రక్తదానశిబిరం



అమరాపురం మేజర్ న్యూస్ : మండల కేంద్రమైన అమరాపురం బ్రహ్మకుమారిస్ రాజయోగ మెడిటేషన్ సెంటర్ లో ఆదివారం విశ్వబ్ బంధుత్వ దినోత్సవ శుభ సందర్భంగా మెగా రక్తదాన శిబిరమును ఓంశాంతి నిర్వాహకురాలు బ్రహ్మకుమారీస్ పుష్పలత ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరిగింది. అనంతపురం ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ బ్లడ్ సెంటర్ డాక్టర్లచే నిర్వహించబడింది. ప్రారంభోత్సవ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ కృష్ణమూర్తి, సహకార సంఘం అధ్యక్షుడు గణేష్, మోజీ జెడ్పిటిసి నరసింహమూర్తి, మాజీ మండల కన్వీనర్ శివ రుద్రప్ప, ఏఎస్ఐ రామాంజనేయులు, తదితరులు పాల్గొన్నారు. నిర్వాహకులు బ్రహ్మకుమారిస్ పుష్పలత మాట్లాడుతూ రక్తదానం చేయడం ద్వారా సాటి మనిషి ప్రాణాపాయంలో ఉన్నప్పుడు ఎంతో ఉపయోగపడుతుందని ఇలాంటి కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి ప్రశంసా పత్రాన్ని అందజేశారు. రాజయోగిని ప్రకాశమణి దాది వారి 18వ పుణ్యస్మృతి దినోత్సవం సందర్భముగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి ఈ కార్యక్రమం ప్రారంభించడం ఎంతో శుభదాయకమన్నారు. ఈ కార్యక్రమంలో దాదాపు 100 మంది దాకా యువకులు విచ్చేసి రక్తదానాన్ని చేశారని ఆమెవారిని ప్రశంసించారు. ప్రమాదాలు శస్త్ర చికిత్సలకు చికిత్స సమయంలో రక్తం చాలా అవసరమని దాతలు అందించిన రక్తదానం ద్వారా మరో ప్రాణానికి జీవం పోస్తుందన్నారు. సాటి మనిషికి సేవ చేయాలనే లక్ష్యంతో ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆమెతో పాటు విచ్చేసిన ముఖ్య నాయకులుపిలుపునిచ్చారు.

## ఏపీటీఎఫ్ సింగనమల మండలం నూతన కార్యవర్గం ఎన్నిక

అనంతపురం విద్య మేజర్ న్యూస్ : ఏపీటీఎఫ్ సింగనమల మండలం నూతన అధ్యక్షులుగా శ్రీనివాసమూర్తి ప్రధాన కార్యదర్శిగా రామమూర్తి ఏకగ్రీవంగా మరొక్కసారి ఎన్నికైన సందర్భంగా జిల్లా అధ్యక్షులు రాయల వెంకటేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్ సిరాజుద్దీన్, రాష్ట్ర పూర్వ కార్యదర్శి బి నర్సింహులు శుభాకాంక్షలు తెలిపారు. అనంతపురం ఉపాధ్యాయ భవన్ లో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఎన్నికల అధికారులు వెంకట రమణ అంజలి దేవి జిల్లా ఆడిట్ కమిటీ కన్వీనర్ వన్నప్ప సీనియర్ నాయకులు సూర్యనారాయణ ఆనంద్ తదితర ఏపీటీఎఫ్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.




# రెండవ రోజు విజయవంతమైన ఐఎఫ్టియు ఉమ్మడి జిల్లా రాజకీయ శిక్షణ తరగతులు

అనంతపురం, మేజర్ న్యూస్ : నిర్మాణాన్ని పటిష్ట పరచండి,కార్మిక ఉద్యమాలను ముందుకు తీసుకు వెళ్ళండి, ఐఎఫ్టియు రాష్ట్ర ఉపాధ్యక్షులు జే వెంకటేశ్వర్లు పిలుపు. ఉమ్మడి అనంతపురం జిల్లా భారత కార్మిక సంఘాల సమాఖ్య (ఐఎఫ్టియు )రాజకీయ తరగతులు పెన్షనర్స్ భవనంలో రెండవ రోజు శనివారం కూడా కొనసాగాయి. రెండో రోజు క్లాసులకు ఐఎఫ్టియు రాష్ట్ర ఉపాధ్యక్షులు జే వెంకటేశ్వర్లు ప్రధాన వక్తగా విచ్చేశారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ క్రింది నుండి పై వరకు నిర్మాణాన్ని పటిష్టపరుచుకోవాలని, కొత్త రంగాలలోకి ఐ ఎఫ్ టి యు విస్తరించాలని, కార్యకర్తలకు శ్రేణులకు కార్మిక వర్గ చైతన్యాన్ని అందించి, వారి తక్షణ, దీర్ఘకాలిక సమస్యల పరిష్కారానికి, అంతిమంగా సమ సమాజ నిర్మాణం కోసం సాగే నూతన ప్రజాస్వామిక విప్లవ సాధనకు సిద్ధం చేయాలని పిలుపుని చ్చారు. ఎన్డీఏ కూటమి చేస్తున్న ఫాసిస్ట్ పాలనకు వ్యతిరేకంగా, లేబర్ కోడ్లకు వ్యతిరేకంగా, కార్మిక చట్టాల అమలు కోసం, ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కార్మికుల ఉద్యోగ భద్రత కోసం, ఉపాధి భద్రతక కోసం పోరాడాలని పిలుపునిచ్చారు . కాంటాక్ట్ అవుట్సోర్సింగ్ , స్కీం వర్కర్ల కార్మికులకు తక్కువ వేతనాలు ఇస్తూ ఎట్టి చాకిరీ చేయించుకుంటూ ప్రభుత్వమే శ్రమ దోపిడీ చేయడం జరుగుతున్నది . అసంఘటిత కార్మికులకు యాజమాన్యాలు అరకొర వేతనాలు ఇస్తున్న వారి మీద లేబర్ అధికారులు ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదు . పై తెలుపుతున్న వారందరి కోసం ఐ ఎఫ్ టి యు పనిచేస్తూ బలమైన కార్మిక ఉద్యమాన్ని నిర్మించాలని మాట్లాడడం జరిగినది . కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రాయలసీమ జిల్లాలలో



పరిశ్రమలను స్థాపించి చదువుకున్న నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేయడం జరిగినది. ఎన్డీఏ కూటమి ప్రభుత్వాలు కార్పొరేట్ కంపెనీల ప్రయోజనాల కోసమే పనిచేస్తున్నాయి. ఈ విధానాలకు వ్యతిరేకంగా కార్మిక వర్గం ఐక్యత పోరాటాల ద్వారా బలమైన ఉద్యమాల నిర్మించడం ద్వారానే వాటిని అడ్డుకోగలుగుతామని కార్మికులకు పిలుపునివ్వడం జరిగినది. కార్యక్రమానికి సభాధ్యక్షులుగా ఐఎఫ్టియు జిల్లా ఉపాధ్యక్షులు చిక్కన్న వ్యవహరించారు. ఐఎఫ్టియు జిల్లా కమిటీ సభ్యులు రఘునాథరెడ్డి, జిలాన్, రామిరెడ్డి, రామాంజ నేయులు, సురేష్ మాట్లాడడం జరిగింది . ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు జిల్లా అధ్యక్షులు ఏసురత్నం , జిల్లా ప్రధాన కార్యదర్శి బి సురేష్ , జిల్లా కమిటీ సభ్యులు మారుతి , నగర అధ్యక్షులు దావీద్ ఉపాధ్యక్షులు నాగరాజు కమిటీ సభ్యులు మాబు, నర్సప్ప, నాగభూషణం, లింగమయ్య బాలు పాల్గొనడం జరిగింది.

# ఓటు హక్కును హరించడం ఆపాలి

### – ఎస్ఐసియు పార్టీ డిమాండ్

అనంతపురం, మేజర్ న్యూస్ : భారత ఎన్నికల కమిషన్ లిస్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ పేరుతో ప్రజల ఓటు హక్కును హరించడం ఆపాలని, ఎన్నికల్లో రిగ్గింగ్, అవకతవకలు ఆపాలని డిమాండ్ చేస్తూ అఖిల భారత నిరసన వారంలో భాగంగా సోషలిస్ట్ యూనిటీ సెంటర్ ఆఫ్ ఇండియా (కమ్యూనిస్టు) ఎస్.యు.సి.ఐ (సి) పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం అనంతపురం క్లాక్ టవర్ వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్.యు.సి.ఐ (సి) పార్టీ జిల్లా కార్యదర్శి డి. రాఘవేంద్ర మాట్లాడుతూ ఈ మధ్యనే భారత ఎన్నికల కమిషన్ (ఈసీఐ) బీహార్ రాష్ట్రంలో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (%వా×=%)కింద ఓటర్ల జాబితా సవరణను చేపట్టి దేశ పౌరులు మాత్రమే ఎన్నికల జాబితాలో ఉండడానికి అర్హులు అనే పేరుమీద ఎన్నికల కమిషన్ గతంలో ప్రచురించిన 7.73 కోట్ల ఓటర్ల జాబితా నుండి 65 లక్షల మంది పేర్లను తొలగించిందని ఓటర్ల జాబితా నుండి విదేశీయులను తొలగించే ఒక ప్రధాన లక్ష్యంతో సవరణ జరిగిందని ఇలా పేర్లను తొలగించడం కేవలం ఓటు హక్కును హరించడం మాత్రమే కాదు. వాస్తవానికిది పౌరసత్వాన్ని నిరాకరించడం అవుతుందని అన్నారు. తమ పుట్టిన తేదీని, తమ తల్లిదండ్రులలో ఒకరి పుట్టిన తేదీ/స్థలాన్ని నిరూపించుకోవాలని 2004 డిసెంబర్ 2 తరువాత పుట్టిన వారు తమతో పాటుగా వారి ఇద్దరి తల్లిదండ్రుల పుట్టిన తేదీ, స్థలాన్నినిరూపించుకోవాలి అంటే ఈ ఆదేశాలతో ఎన్నికల కమిషన్ దొడ్డిదారిన ఎన్ఆర్సీని తీసుకరావడానికి




ప్రయత్నిస్తున్నట్లుగా ఉందని అన్నారు. పౌరసత్వానికి కొలమానాన్ని నిర్ధారించడం ఎన్నికల కమిషన్ విధి కాదు. కమిషన్ సూచించిన 11 ఐడెంటిటి పత్రాలలోని ఆధార్, రేషన్ కార్డులు, ప్రత్యేకించి ఫోటోతో ఉన్న ఓటర్ ఐడీ కార్డుల ద్వారా కచ్చితమైన ఓటరు జాబితా ఆధారంగా సక్రమ, స్వేచ్ఛాయుత ఎన్నికలను రూఢీ చేయాలి. అయితే కమిషన్ స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ చేపట్టి అందుకు విరుద్దంగా చేస్తోందని అన్నారు. ఎన్నికల కమిషన్ దేశవ్యాప్తంగా %వా.×.=% ను అమలు చేస్తామని ప్రకటించిందని ఆ విధంగా చేస్తే కోట్ల మంది ఓటు హక్కు కోల్పోయే ప్రమాదం ఉందన్నారు. అధికారపక్ష ప్రయోజనాల కోసం ఎన్నికల కమిషన్ హడావిడిగా ఇటువంటి ఓటు జాబితా సవరణలు చేయటం సరిఅయినది కాదని, స్పెషల్ ఇంటెన్స్ రివిజన్ ను రద్దు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ యు సి ఐ(సి) పార్టీ జిల్లా నాయకులు కె. తబ్రేజ్ ఖాన్, బి.నాగముత్యాలు, ఈ.మహేష్, నగర నాయకులు ఎం. కిషోర్, టి. నరేంద్ర, పి.సురేష్ పార్టీ కార్యకర్తలు నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు.

## పదవి విరమణ ఆర్టీసీ ఉద్యోగి చిన్నప్పకు ఘన సన్మానం..



మడకశిర మేజర్ న్యూస్: మడకశిర ఏపీఎస్ ఆర్టీసీ నందు విధులు నిర్వహిస్తూ ఏపీఎస్ఆర్టీసీకి సంస్థకు తనవంతు సేవలందిస్తూ తన తోటి విధులు నిర్వహిస్తున్న ఉద్యోగ సిబ్బందితో కలిసిమెలిసి మంచి మనసుతో అందరి ఆదరాభిమానాలతో పాటు ప్రజల మన్ననలు పొందిన ఆర్టీసీ ఉద్యోగి చిన్నప్పకు ఆదివారం రోజు ఏపీఎస్ఆర్టీసీ బస్టాండ్ ఆవరణంలో పదవి విరమణ కార్యక్రమం చేపట్టారు.ఈ కార్యక్రమానికి విచ్చేసిన మాజీ మున్సిపల్ చైర్మన్ ప్రకాష్,శ్రీదేవి,టైలర్ హనుమంతు,గాయిత్రి, నరసింహప్ప,లు పదవి విరమణ ఉద్యోగి చిన్నప్పకు పూలమాలలు వేసి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో వీరితోపాటు ఏపీఎస్ఆర్టీసీ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## తెదేపా నాయకుడిని పరామర్శించిన మాజీ ఎమ్మెల్సీ గుండుమల

అమరాపురం మేజర్ న్యూస్: మండల పరిధిలోని హేమావతి గ్రామంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు రామచంద్రప్ప అనారోగ్యం కారణంగా ఆసుపత్రిలో చికిత్స పొంది, ఇంటిలో విశ్రాంతి తీసుకుంటుండగా, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి అతని యోగక్షేమాలను అడిగి, అతని కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కుమార్ స్వామి, ఎస్సీ సెల్ నియోజకవర్గ అధ్యక్షులు జయకుమార్, పంచాయతీ కన్వీనర్ తిప్పజ్జ, టి ఎన్ టి సి తాలుక ఉపాధ్యక్షులు రామచంద్రప్ప, మాజీ పంచాయతీ కన్వీనర్ గోవిందరాజులు సీనియర్ నాయకులు మహాలింగప్ప నారాయణప్ప మాజీ ఎంపీటీసీ శివకుమార్ శ్రీనివాస్ యాదవ్, ఆలయ కమిటీ చైర్మన్ కరేగౌడ్, సప్లయర్ సిద్దేశ్వర , గోపి యాదవ్, సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.





# రాయలచెరువులో క్రికెట్ టోర్నమెంట్ విజేత తాడిపత్రి జట్టు

**యాడికి, మేజర్ న్యూస్ :** మండల పరిధి రాయలచెరువు గ్రామం సివిఆర్ మైదానం నందు గత 25 రోజుల నుండి నిర్వహిస్తున్న జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ నందు ఆదివారం జరిగిన ఫైనల్ మ్యాచ్ లో తాడిపత్రి జట్టు యాడికి క్రికెట్ జట్టుపై సునాయాసంగా విజయం సాధించింది. టాస్ గెలిచిన యాడికి తాడిపత్రి క్రికెట్ జట్టునకు బ్యాటింగ్కు ఆహ్వానించగా నిర్ణీత 12 ఓవర్లకు 131 పరుగులు చేసింది. 132 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన యాడికి 101 పరుగులు సాధించి రన్నర్ ఆఫ్ గా నిలిచింది. ఫైనల్ లో విశేష ప్రతిభ కనబరిచిన దాదా పీర్ మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ గా ఎంపికయ్యాడు. ఈ సందర్భంగా నిర్వాహకులు టోర్నమెంట్ ఆద్యాంతము విశేష ప్రతిభ కనబరిచిన వివిధ గ్రామాల జట్టు క్రీడాకారులను మెమెంటోలతో సత్కరించింది. బెస్ట్ బ్యాటింగ్ తాడిపత్రి అశ్రాఫ్ బెస్ట్ బౌలింగ్ రాయలచెరువు ఖలీల్ భాష బెస్ట్ ఆల్ రౌండర్ రాయలచెరువు లోకేష్ బెస్ట్ క్యాచ్ నవాజ్ తాడిపత్రి బెస్ట్ సెంచరీ అరుణ్ కుమార్ యాడికి. క్రీడాకారులకు నిర్వాహకులు ఘనంగా సత్కరించారు. కాగా ఫైనల్లో ప్రతి సిక్స్ నకు వంద రూపాయలు, హ్యాట్రిక్ సిక్స్ లకు 500 రూపాయలు, ఒకే ఓవర్ లో మూడు సిక్స్ లకు 3000 రూపాయలు, హ్యాట్రిక్ వికెట్లకు 500 రూపాయలు, ఇన్నింగ్స్ మొదటి బంతి నకు వెయ్యి రూపాయలు చొప్పున రాయల చెరువు గ్రామానికి చెందిన పలువురు యువకులు బంపర్ ఆఫర్లు ప్రకటించి ఇటు క్రీడాకారులను ఉత్తేజ పరుస్తూ, మరోవైపు ప్రేక్షకులను ఉర్రూతలూగించారు.

ఈ బంపర్ ఆఫర్లను క్రీడాకారులు సద్వినియోగ పరుచుకొని పరుగులతోపాటు డబ్బుల వర్షం కురిపించుకోవడం ప్రేక్షకులను అబ్బురపరిచింది. గత వారంలో జరిగిన తాడిపత్రి – గుత్తి ( హై వోల్టేజ్ మ్యాచ్ ) హేమాహేమి జట్లు చివరకు ఫలితం కొరకు సూపర్ ఓవర్ నకు దారి తీయడం, క్వార్టర్ ఫైనల్లో జరిగిన ఆ మ్యాచ్లో గుత్తి వెను తిరగడం పాఠకులకు విదితమే. టోర్నమెంట్ నిర్వాహకులు గుత్తి జట్టు యొక్క ప్రతిభను గుర్తించి, ప్రతిభ పురస్కారంతోపాటు 5000 రూపాయలు నగదు అందజేయడం రాయలచెరువు యాజమాన్యం వారి ఔన్నత్యానికి, క్రీడా స్ఫూర్తి కి నిదర్శనం అని క్రీడాకారులు చర్చించుకోవడం విశేషం. ప్రథమ బహుమతి విజేత తాడిపత్రి జట్టు నకు కమ్మ సంఘం 40 వేల రూపాయలను మాజీ సర్పంచ్ గోపాల్ నాయుడు చేతులమీదుగా, ద్వితీయ బహుమతి యాడికి జట్టునకు 30 వేల రూపాయలతో పాటు ట్రోఫీని రంగనాథ్ చౌదరి నిహాన్ బండారు లు అందజేశారు. తృతీయ బహుమతి రాయల చెరువు జట్టునకు వాల్మీకి సంఘం సభ్యులు డాక్టర్ శివయ్య సుధాకర్ తదితరులు 20వేలు నగదు తోపాటు ట్రోఫీ నీ అందజేశారు. నాలుగవ బహుమతి నరసాపురం జట్టునకు పదివేల రూపాయలు శ్రీవిద్య ఇంగ్లీష్ మీడియం స్కూల్ యాజమాన్యం సుదర్శన్ చేతులమీదుగా నగదుతో పాటు ట్రోఫీని అందజేశారు. ట్రోఫీలను సంజీవ సంజీవరాయ చారిటబుల్ ట్రస్ట్ తరపున అనిల్ కుమార్ అందజేశారు. త్రాగునీటిని రవి కూల్ డ్రింక్స్ రాయల్ చెరువు, ఫైనల్లో అమిలినేని శ్రీధర్, సోదరులు ప్రేక్షకులకు క్రీడాకారులకు అన్నదానం నిర్వహించారు. రాయల చెరువు యాజమాన్యం దాతలకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపి వారికి అభినందించారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున క్రీడాకారులు, గ్రామ పెద్దలు ప్రజలు పాల్గొన్నారు.



# బెస్ట్ ఆల్ రౌండర్ లోకేషన్‌నకు రూ.5వేలు నగదు అందజేత

**యాడికి, మేజర్ న్యూస్ :** మండల పరిధి రాయల చెరువు గ్రామం సివిఆర్ మైదానం నందు ఈ నెల 6వ తేదీ ప్రారంభమైన జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ నందు రాయల చెరువు గ్రామానికి చెందిన క్రీడాకారుడు లోకేష్ విశేష ప్రతిభ కనబరిచి బెస్ట్ ఆల్రౌండర్ గా ఎంపిక అవ్వడం పట్ల శ్రీవిద్య ఇంగ్లీష్ మీడియం స్కూల్ కరస్పాండెంట్ సుదర్శన్ అతనిని అభినందిస్తూ ఆదివారం రూ.5వేల రూపాయలు నగదును అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి విద్యార్థులు మైదానంలో క్రీడల పట్ల ఆసక్తి కనబరచాలని ఇలాంటివారు విద్యార్థులకు ఆదర్శప్రాయాలు కావాలని, సెల్ఫోన్ల వలన కలిగే దుష్ఫలితాల గురించి వివరించారు. మానసిక ఉల్లాసం క్రీడలతోనే సాధ్యమవుతుందని తల్లిదండ్రులు ప్రతి ఒక్కరూ తమ పిల్లలను క్రీడలకు ప్రోత్సహించాలని ఆయన పలు సూచనలు సలహాలు అందించారు. క్రీడాకారులు కూడా సమయం చూసుకొని ఆయా పాఠశాలలో విద్యార్థులకు క్రీడల పట్ల అవగాహన కల్పించాల్సిందిగా ఆయన సూచించారు. అనంతరం విశేష ప్రతిభ కనబరిచిన లోకేష్ నకు బెస్ట్ ఆల్ రౌండర్ ట్రోఫీతో పాటు 5 వేల రూపాయలు నగదును అందజేశారు.

# అత్యధిక ధర పలికిన ఫ్రెండ్స్ గణేష్ లడ్డు..

## రూ. 1.75 లక్షలకు సొంతం చేసుకున్న మున్నా నగర్ రమేష్ సోదరుడు పూల వెంకటేష్

**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** అనంతపురం సాయి నగర్ సెకండ్ క్లాస్ లో ఫ్రెండ్స్ గణేష్ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో వినాయక చవితి ఉత్సవాలు అట్టహాసంగా జరుగుతున్నాయి. చివరి రోజు వినాయక ప్రతిమ నిమజ్జనం కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన లడ్డు వేలంపాటలో రాయలసీమ బలిజ మహా సంఘం యువజన అధ్యక్షులు రమేష్ రాయల్ సోదరుడు రాయలసీమ బలిజ సంఘం యువజన జిల్లా ఉపాధ్యక్షులు పూల వెంకటేష్ రూ. 1.75 లక్షలకు స్వామివారి లడ్డు ప్రసాదాన్ని సొంతం చేసుకున్నారు.





# తాము చేసిన సేవలతోనే ఉద్యోగులకు గుర్తింపు

## ఎంఈఓ పదవీ విరమణలో ఎంపీడీఓ కొండన్న



**రాయదుర్గం, మేజర్ న్యూస్:** ఉద్యోగంలో వారు నిర్వహించిన విధులు, బాధ్యతలతో పాటు వారి పరిధిలో ప్రజలకు అందించిన సేవలే ఉద్యోగులకు తగిన గుర్తింపు లభిస్తుందని ఎంపీడీఓ కొండన్న అన్నారు. మండలం పరిధిలోని మద్దానేశ్వర స్వామి కళ్యాణ మండపంలో ఆదివారం ఎంఈఓ నాగమణి పదవీ విరమణ జరిగింది. ఈ సందర్భంగా ఆయన ఎంఈఓ చేసిన సేవలను కొనియాడారు. అనంతరం ఎంఈఓ దంపతులకు శాలువా కప్పి ఘనంగా సన్మానించి పదవీ విరమణ వీడ్కోలు పలికారు. అలాగే ఎంఈఓ2 వెంకటరమేష్, ఎమ్మార్వో కార్యాలయ సిబ్బంది, రాయదుర్గం, గుమ్మగట్ట మండలాల ఉపాధ్యాయులు ఆమెను ఘనంగా సన్మానించారు.



# ఘనంగా బీఎస్పీ రాష్ట్ర కార్యదర్శి జన్మదిన వేడుకలు

**రాయదుర్గం, మేజర్ న్యూస్:** బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి, రాయలసీమ ఇంచార్జి చిందునూరు నాగరాజు జన్మదిన వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. విజయవాడలోని శ్రీపాద హోటల్ లో బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుల ఆధ్వర్యంలో నాగరాజు జన్మదిన వేడుకలను నిర్వహించగా, అనంతపురం నియోజకవర్గం బీఎస్పీ ఇంచార్జి హరిప్రసాద్, న్యాయవాది నారాయణ ముఖ్య అతిథులుగా హాజరు కాగా రాయదుర్గం పట్టణంలోని ఏపీఎన్జీఓ భవనంలో రాయదుర్గం కమిటీ సభ్యులు చిందనూరు నాగరాజు జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి కేక్ కట్ చేసి స్వీట్లు పంచుకున్నారు. చిందనూరు నాగరాజు నాయకత్వంలో బహుజన్ సమాజ్ పార్టీని మరింత బలోపేతం దిశగా తీసుకెళతామని తెలిపారు. అనంతరం వారు అన్నదానం చేశారు. అంతకు మునుపు వారు మహనీయుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ తాలూకా అధ్యక్షులు జయచంద్ర, ఇంచార్జులు క్రిష్ణ నాగరాజు, ఉపాధ్యక్షులు ఫకృద్దీన్, కోశాధికారి పల్లేపల్లి గంగాధర తదితరులు పాల్గొన్నారు.



# నిమజ్జనానికి తరలిన గణనాథులు

**తాడిపత్రి, మేజర్ న్యూస్:** తాడిపత్రి పట్టణంలో గత నాలుగు రోజులు గా పూజలు అందుకుని గణనాథుడు శోభయాత్రగా నిమజ్జనానికి తరలి వెళ్లడం ఆదివారం సందడి వాతావరణం నెలకొంది.నిమజ్జన శోభాయాత్రను పట్టణంలోని గాంధీ సర్కిల్లో ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్ రెడ్డి ప్రారంభించారు.విగ్రహాల వెంట భక్తులు జై బోలో గణేష్ మహారాజ్ కి జై అంటూ నినాదాలతో సందడి చేశారు. బ్యాండ్ బాజాలతో, సాంస్కృతిక కార్యక్రమాల తో నిమజ్జనం శోభ సంతరించుకుంది. పట్టణంలోని దాదాపు500 విగ్రహాలు పోలీస్ అధికారులు సూచన మేరకు ఆలూరు, సింగనమల, రైల్వే కొండాపురం ప్రాంతాలలో నిమజ్జనం చేశారు. ఏఎస్పి రోహిత్ కుమార్ చౌదరి పర్యవేక్షణలో టౌన్ సిఐ సాయి ప్రసాద్, రూరల్ సిఐ శివ గంగాధర్ రెడ్డి దాదాపు 500 మంది పోలీసులతో భారీ పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు.

# వెళ్లిరా.. వినాయకా



**పరిగి మేజర్ న్యూస్:** మండల పరిధిలోనీ ధనాపురంలో ఆదివారం వినాయక చవితి వేడుకలు ఘనంగా జరిగాయి. శ్రీ విఘ్నేష సేవాసమితి ఆధ్వర్యంలో ధనాపురం సర్కిల్లో ఏర్పాటు చేసిన మట్టి వినాయకుడికి శ్రీకాంత్ రెడ్డి మిత్ర బృందం కలసి పూజలు నిర్వహించారు. వినాయక ప్రతిమలు నిమజ్జనానికి తరలించారు.పెద్ద సంఖ్యలో భక్తులు ప్రసాదాలు స్వీకరించారు.



# వినాయకుడి నిమజ్జనంలో ఉద్రిక్తత

## జెసి, కాకర్ల వర్గీల మధ్య రాళ్ల ఘర్షణ



తాడిపత్రి, మేజర్ న్యూస్: పట్టణంలో గణేశుని నిమజ్జన శోభాయాత్ర జరుగుతున్న సమయంలో ఒకసారిగా రాళ్ల ఘర్షణ చోటుచేసుకుంది. వివరాల్లోకెళ్తే తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో గణేష్ నిమజ్జన కార్యక్రమంలో సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటు చేశారు. అయితే టీడీపీ చెందిన కాకర్ల రంగనాథ్ గణేష్ విగ్రహం శోభ యాత్రలో వెళ్తున్న సమయంలో మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్ రెడ్డి ఆలస్యం అయింది విగ్రహం ముందుకు సాగాలని వారిని కోరారు. కాకర్ల రంగనాథ్ మీరు ఎవరు చెప్పడానికి అంటూ సమాధానం ఇవ్వడంతో జేసీ ఆగ్రహం వ్యక్తం చేశారు. దీంతో జెసి వర్గీయులు, కాకర్ల వర్గీల మధ్య తోపులాట చోటుచేసుకుంది. వెంటనే పోలీసులు రంగ ప్రవేశం చేసి ఇరు వర్గాలు శాంతింప చేశారు. అయితే అశోక్ పిల్లర్ సర్కిల్ రామచంద్ర లాడ్జ్ పరిసర ప్రాంతాల్లో రాగానే ఇరువర్గాలు రాళ్ల దాడికి పాల్పడ్డారు. వెంటనే అప్రమత్తమైన పోలీసులు ఇరు వర్గాలను చదరగొట్టారు. ఈ దాడిలో కాకర్ల రంగనాథ్ విగ్రహం తీసుకెళ్తున్న లారీ, డీజే ఏర్పాటు చేసిన ఐచర్ వాహనం ధ్వంసం అయ్యాయి. ఈ దాడిలో కొంతమందికి గాయాలైనట్లు సమాచారం.అనంతరం ఏఎస్పి రోహిత్ కుమార్ చౌదరి శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన%శీ% గా వ్యవహరిస్తామని ఇరు వర్గాలను హెచ్చరించారు.

# డీఎస్సీ ఫలితాల్లో సంస్కృతి సేవా సమితి శిక్షణార్థుల ప్రతిభ

## 207 మంది హిందీ ఉపాధ్యాయులుగా ఎంపిక – మంత్రి సత్యకుమార్ యాదవ్ అభినందనలు



**శ్రీసత్యసాయిజిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్:** రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత విద్యార్థులకు ఉద్యోగావకాశాలు కల్పించేందుకు చేపట్టిన పలు కార్యక్రమాల్లో భాగంగా, ప్రొద్దుటూరులోని శ్రీకృష్ణ గీతాశ్రం వద్ద సంస్కృతి సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన డీఎస్సీ హిందీ ఉపాధ్యాయుల శిక్షణా కార్యక్రమం అద్భుత ఫలితాలను సాధించింది. రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ స్థాపించి నడుపుతున్న సంస్కృతి స్వచ్ఛంద సంస్థ అకాడమీ ద్వారా శిక్షణ పొందిన 400 మందిలో, తాజాగా జరిగిన మెగా డీఎస్సీ పరీక్షల్లో 207 మంది అభ్యర్థులు పాఠశాల సహాయకులు, పి జి టి, టి జి టి ఉద్యోగాలకు ఎంపిక కావడం గర్వకారణం. శిక్షణ పొందిన విద్యార్థులు ప్రదర్శించిన ప్రతిభతో ఈసారి 4 జిల్లాల్లో జిల్లా ప్రథములు, 7 జిల్లాల్లో జిల్లా ద్వితీయులు సాధించడం విశేషం. అంతేకాక, దాదాపు 20 మంది అభ్యర్థులు 80 మార్కులకుపైగా రాణించి, తమ ప్రతిభను నిరూపించారు. ఈ సందర్భంగా మంత్రి సత్యకుమార్ యాదవ్ విజేతలతో ఫోన్ ద్వారా మాట్లాడి వారికి హృదయపూర్వక అభినందనలు తెలిపారు. ఉపాధ్యాయ వృత్తి ప్రాముఖ్యతను ప్రస్తావిస్తూ, ౨ అన్ని వృత్తులలో పవిత్రమైనది ఉపాధ్యాయ వృత్తి. సమాజ అభివృద్ధికి, భవిష్యత్ తరాల తీరికకు ఉపాధ్యాయుల పాత్ర అత్యంత కీలకం. పేద మరియు మధ్యతరగతి కుటుంబాలకు చెందిన విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడమే



నిజమైన సేవ. మీరు భవిష్యత్ తరాలకు మార్గదర్శకులుగా నిలవాలిఅని శుభాకాంక్షలు తెలిపారు. అదే సమయంలో సంస్కృతి సేవా సమితి ద్వారా శిక్షణ అందించడంలో, విద్యార్థులకు ఉన్నతమైన మార్గదర్శకత్వం కల్పించడంలో కీలక పాత్ర పోషించిన కె. సురేష్ కృషిని మంత్రి ప్రత్యేకంగా అభినందించారు. ఆయన ప్రోత్సాహం, కృషి కారణంగా విద్యార్థులు ఇంతటి విజయం సాధించగలిగారని మంత్రి అన్నారు. తాజా ఫలితాలతో ఉత్సాహం పొందిన సంస్కృతి సేవా సమితి భవిష్యత్తులో మరింత మంది విద్యార్థులకు డీఎస్సీ, పాఠశాల ఉపాధ్యాయుల శిక్షణను విస్తృతంగా అందించాలని నిర్ణయించింది. దీనివల్ల రాష్ట్రవ్యాప్తంగా పేద, మధ్యతరగతి కుటుంబాలకు చెందిన ప్రతిభావంతులైన విద్యార్థులు ప్రభుత్వ ఉద్యోగాల్లో మరింత అవకాశాలను పొందగలరని మంత్రి సత్యకుమార్ యాదవ్ విశ్వాసం వ్యక్తం చేశారు.